తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
30 వార్త వార్షికోత్సవం

# వారం రోజుల గంగజాతర ఆదాయం రూ.55,37లక్షలు



## గత ఏడాదికంటే ఐదు రెట్లు అధికం

తిరుపతి, మే 14 ప్రభాతవార్త:
రాయలసీమజిల్లాల్లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మజాతర వారంరోజుల్లో భక్తులు ఆలయంకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పించిన కానుకల ఆదాయం 55.,37లక్షలు రూపాయలు చేకూరిందని ఆలయ ఛైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఈఓ జయకుమార్‌తెలిపారు. ఈనెల 5వతేదీ నుండి 13వతేదీ వరకు వారంరోజులు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు హుండీకి కానుకలు సమర్పించడంతో గురువారం లెక్కింపు జరిగింది. గంగజాతర రోజు సేవా టికెట్లను విక్రయించడం వలన 17,48,900 లక్షలురూపాయల లు , తాత్కాలిక హుండీల ద్వారా 6,48,341లక్షలు, శాశ్వత హుండీల ద్వారా 48,89,164/ లక్షలు రూపాయలు మొత్తం కలిపి హుండీల ద్వారా 55,37,505 లక్షలు లభించింది. 95 గ్రాముల 900మిల్లీ గ్రాముల బంగారు, 461 గ్రాములు వెండి చేకూరింది. ఈ ఏడాది ఇంగ్లాండ్ కరెన్సీ 40 పౌండ్లు, అరబ్ కరెన్సీ 215 దిర్హమ్స్, అమెరికన్ కరెన్సీ 66 డాలర్స్ హుండీకి చేరినట్లు ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ ఈఓ ఎ. జయకుమార్ తెలిపారు .కాగా గత ఏడాది జాతర ఉత్సవాల్లో హుండీకి సమర్పించిన కానుకల ఆదాయం 10,69,618రూపాయలు చేకూరింది.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలబెడదాం

## -ఇన్‌ఛార్జి కమిషనర్ శారదా దేవి



తిరుపతి,మే 14ప్రభాతవార్త:
జాతీయ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో పాల్గొనేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజినీరింగ్, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంచార్జి కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామని తెలిపారు. ముఖ్యంగా చెత్త సేకరణ కు వెళ్లే సిబ్బంది ప్రజలతో మార్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానం పైన, ఫీడ్ బ్యాక్ ఇచ్చే విధానంపైన ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

పారిశుద్ధం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ స్థానం సాధిం చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి. ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మేస్త్రీలు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో శాంతిపురం

**డ్రైనేజీ సమస్యతో సతమతం**
**బస్టాండ్ లేక పట్టణవాసులు ఎండకు విలవిల**



శాంతిపురం, మే 14 ప్రభాతవార్త
మండల కేంద్రమైన శాంతిపురం పలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు మండల కేంద్రంలో డ్రైనేజీ లేకపోవడం ప్రధానంగా మండల కేంద్ర ప్రజలని పట్టి పీడిస్తోంది. గతంలో 10 గృహాలతో ప్రారంభమైన శాంతిపురం నేడు వందల సంఖ్యలో గృహాల నిర్మాణం కావడం, గృహాలు నుంచి వచ్చే మురికి నీటిని బయటికి బయటకు పంపేందుకు కోసం ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కొంతమంది అయితే ఏకంగా గృహాల వద్ద చిన్నపాటి గొయ్యలు తీసుకుని మురికి నీటిని అందులో వదులుకుంటున్నారు. మరికొందరైతే మురికి నీటిని రోడ్లపై వదిలేస్తున్నారు. దీనికి తోడు మండల కేంద్రంలో ఇంతవరకు ఒక్క బస్సు స్టేషన్కూడా ఏర్పాటు చేయకపోవడం తో ప్రజలు వర్షం వస్తే తడుస్తూ ఎండకు ఎం డి బస్సుల కోసం పడిగాపులు కాస్తుంటారు. ఇదేమిటని ఎవరైనా ప్రశ్నించిన స్థలం వివాదంలో ఉందని అందుకోసమే బస్సు షెల్టర్ ఏర్పాటు చేయలేదని ఒక్కమాటలో అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు .ఆ స్థలమే కాకపోతే మిగిలిన స్థలాలు లేవా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక ప్రాథమిక పాఠశాల విషయానికొస్తే గ్రామీణ ప్రాంతాల్లో సైతం నూతన భవనాలతో పాఠశాల భవనాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. కానీ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంటుంది. ఈ స్థలం కూడా కోర్టులో ఉన్న కారణంగానే పాఠశాలను అభివృద్ధి చేయలేకపోతున్నామని అధికారులు, ప్రజాప్రతి నిధులు పేర్కొంటున్నారు. మండల కేంద్రం సమీపంలో ప్రవహించే పాలారు నది వ్యర్థాలతో కలిసి దుర్గంధం వేదజల్లుతోంది .గతంలో కార్తీక మాసాల్లో ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఇక్కడ స్నానాలు ఆచరించి వెళ్లేవారని ప్రస్తుతం పా లారునది ఓ మురికి కూపంగా మారిపోవడం, పాలారు సమీప ప్రాంతాలు ఆక్రమణ ల కి గురి కావడంతో ఓ చిన్నపాటి కాలువగా మారిపోయింది .ఈ విషయాలపై అధికారులు ప్రజాప్రతిని ధులు సమన్వయంతో స్పందించి మండల కేంద్రంలోని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


శివయ్య సేవలో రైలే ఐజి
గణనాదుడి సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి
గంగమ్మకు ఘనంగా పుట్టింటి సారె
బావిలో మునిగి రైతు మృతి 4లో


# మామిడి రైతు బతుకు ఎలా!

**గుజ్జు ఫ్యాక్టరీలు తెరిపించడానికి చర్యలు**
**- మామిడికి గిట్టుబాటు ధర**
**రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్**



చిత్తూరుహెల్త్, మే 14 ప్రభాతవార్త:
గత ఏడాది మామిడిని నమ్ముకుని రైతు నట్టేట మునిగాడని, ఈ సీజన్‌లో మామిడి రైతు పరిస్థితి ఏమిటని రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు రామానాయుడు ప్రశ్నించారు. చిత్తూరులో గురువారం జరిగిన జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ ఇప్పటికే అకాల వర్షానికి చెట్లలో వున్న మామిడి రాలిపోవడంతో రైతులు నోర్లు బాదుకుంటున్నారని, ఈ పరిస్థితుల్లో మామిడి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ సీజన్‌లో మామిడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వం మామిడి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం మానుకోవాలన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడుకు రైతుల పట్ల నిజంగా చిత్తశుద్ధి వుంటే మామిడికి గిట్టుబాటు ధరను సత్వరం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడి ప్రజలకు ఉచిత సలహాలు ఇవ్వడానికి బదులు తన విదేశీ యాత్రలు, తన వెంట వస్తున్న వందలాది కార్లను, దుబారా ఖర్చులను ఆదా చేసి ప్రభుత్వ ఖజానాకు లబ్ది కలిగేలా చేయాలన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాకి లెక్కలు చెప్తున్నారని, శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు జవాబుదారీగా వుండాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు కోదండయ్య, విసి గోపినాథ్, దాసరి చంద్ర, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో సమగ్ర పర్యవేక్షణ


## దిశా కమిటీ సమీక్షా సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు, మే 14 ప్రభాతవార్త:
ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా ఎలాంటి వ్యత్యాసం లేకుండా అధికారులు సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గురువారం జిల్లా అభివృద్ధిపై దిశా కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు గోవిందప్ప, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఖాళీగా వున్న పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి త్వరితంగా భర్తీ చేయాలని ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వంకు సంబంధించి అమలులో వున్న 70 సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన లబ్దిదారులకు పథకాలు ఆలస్యం లేకుండా చేరేలా చూడాలన్నారు. అలాగే ప్రతి పథకంలో నిధుల వినియోగం, పనుల అమలు, లబ్దిదారుల వివరాలు తదితర అంశాల్లో స్పష్టమైన అవగాహన కలిగి వుండాలన్నారు. భవిష్యత్తులో ఎవరైనా ప్రశ్నిస్తే పథకాలకు సంబంధించి సమగ్ర వివరాలు అందించేలా రికార్డులు సిద్ధం చేసి వుంచుకోవాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుల నియంత్రణ, పొదుపు చర్యలంపై దృష్టి సారిస్తున్నాయన్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు కుటుంబ స్థాయిలో సైతం అనవసర ఖర్చులు తగ్గించుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఆహార వ్యర్థంను నివారించడం ద్వారా గ్యాస్, ఇతర వనరుల వినియోగంను తగ్గించుకోవచ్చునన్నారు. విదేశీ మారక నిల్వల పరిరక్షణ కోసం బంగారం కొనుగోళ్ళు తగ్గించడం, ఇంధన పొదుపు కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంను ప్రోత్సహించడం వంటి చర్యలు దేశ పరిస్థితులను సూచిస్తున్నాయన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రజలకు మార్గనిర్ధేశకులుగా వ్యవహరించాలని, పొదుల చర్యలు, వనరుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎంపీ దగ్గుమళ్ళకు వివరించారు. జిల్లాలో 3,100 చెరువుల ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగిందని, గత ఏడాది మంచి వర్షాలు నమోదైనప్పటికీ దాదాపు 1,200 చెరువుల్లో 70 శాతం కంటే తక్కువ స్థాయిలో మాత్రమే నిండాయన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో వుంచుకుని ఫీడర్ ఛానల్స్ శుభ్రపరిచే పనులను వేగవంతం చేస్తున్నామని, మట్టితొలగింపు, కాలువల శుభ్రపరిచే పనులు సమర్థవంతంగా జరిగితే ఈ ఏడాది చెరువులు పూర్తి స్థాయిలో నిండే అవకాశం వుంటుందన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన(పిఎంఎజివై) కింద జిల్లాలో మొదటి దశలో 66 ఎస్సీ గ్రామాలను ఎంపిక చేసి 437 పనులను ఆమోదించడం జరిగిందని, ప్రతి ఎస్సీ కాలనీలో సుమారు రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, ఇందులో 342 పనులకు సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మిగిలిన 95 పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, విద్య, వైద్యం, విద్యుత్, సంక్షేమ శాఖలు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ ఉత్సవం ఊరేగింపు

కుప్పం, మే 14 ప్రభాతవార్త



కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా గురువారం రాత్రి శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కళు తెర తొలగించి అమ్మవారిని శేష వాహనాలపై రెండు ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. కాగా శుక్రవారం అమ్మవారి ఆలయ సమీపంలో సిఎం చంద్రబాబునాయుడు తరపున భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే సుమంగళి సౌభాగ్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక చెరువు కట్ట నుంచి అమ్మవారి ఆలయం వరకు ముత్తైదు మహిళలతో అమ్మవారికి పసుపు, కు ంకుమ, గాజులు, పూలు, తిరుమల శ్రీవారి ఆలయం నుంచి వస్త్రాలు ఊరేగింపుగా తీసుకువస్తారని ఈ కార్యక్రమం సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ బిఎ ంకె రవిచంద్రబాబు తెలిపారు.

# రాష్ట్ర ట్రాన్స్‌జెండర్ సంక్షేమ బోర్డు ఏర్పాటు

## రాయలసీమ ప్రాంత ప్రతినిధిగా తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సభ్యత్వం..



తిరుపతి కలెక్టరేట్, మే 14 ప్రభాతవార్త,
2026: రాష్ట్ర ట్రాన్స్‌జెండర్ సంక్షేమ బోర్డు తొలి సమావేశం అమరావతిలోని ఏపీ సెక్రటేరియట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి దోలా వీరాంజనేయ స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సెక్రటరీ ఎ. సూర్యకుమారి, ఐఏఎస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు పాల్గొనగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ గురువారం సాయంత్రం వర్చువల్ విధానంలో కలెక్టర్ బంగ్లా నుండి పాల్గొన్నారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి ట్రాన్స్‌జెండర్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్-2019 , రూల్స్-2020 నిబంధనలను అనుసరించి జీవో ఎంఎస్ నెంబర్.14, తేదీ:12052026 మేరకు ఏర్పాటు చేయబడిన బోర్డు రాయలసీమ ప్రతినిధిగా తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కు సభ్యత్వం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బోర్డు ఛైర్‌పర్సన్‌గా విభిన్న ప్రభావంతులు, ట్రాన్స్‌జెండర్ , వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి దోలా వీరాంజనేయ స్వామి వ్యవహరిస్తుండగా, మెంబర్ సెక్రటరీగా మహిళలు, శిశువులు, విభిన్న ప్రభావంతులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి వ్యవహరిస్తారు. తిరుపతి జిల్లా కలెక్టర్ , డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ - రాయలసీమ ప్రాంత ప్రతినిధిగా, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ - ఆంధ్ర ప్రాంత ప్రతినిధిగా నియమించారు. ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులుగా కోట ప్రేమ్ సాగర్ రాయ్, నక్కా జీవన్ కుమారి, బోను దుర్గ ఉన్నారు. ఈ బోర్డు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమానికి సంబంధించిన పథకాలు, చట్టాలు మరియు కార్యక్రమాల రూపకల్పనలో ప్రభుత్వానికి సలహాలు అందించడం, అమలు అవుతున్న సంక్షేమ పథకాల ప్రభావాన్ని మూల్యాంకనం చేయడం, వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలోని ట్రాన్స్‌జెండర్ సమాజానికి సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో మరింత సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.




# అర్ధగిరి ఆలయ సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ

- కలెక్టర్ సుమిత్‌కుమార్





**తవణంపల్లి, మే 14 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్ర డిప్యూటీ సిఎం కార్యాలయం ఆదేశాల మేరకు అర్ధగిరి ఆలయ దర్శనార్థం వచ్చిన భక్తులకు కనీస వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయానికి వీలుగా పలు శాఖల అధికారులతో గురువారం అర్ధగిరి దేవస్థానం కార్యాలయంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులతో పాటు దేవాదాయశాఖ, పంచాయతీరాజ్, అటవీ, డ్వామా, పర్యాటక, ఉద్యావన శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్ధగిరి ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు అవసరమైన మంచినీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి కనీస వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు భక్తులకు ఆహ్లాదంను కల్పించడానికి పార్కులు, వన మూలిక వనం, గిరి ప్రదిక్షిణ తదితర శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ఆయా శాఖల అధికారులు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ప్రాధాన్యతా ప్రాతిపదికన భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయం వద్ద అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా జూన్ 15వ తేదీలోపు ఈ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. అర్ధగిరి గిరి ప్రదిక్షణ కోసం సుమారు 13 కిమీ మేరకు సిసి రోడ్డు నిర్మించడానికి ప్రణాళికను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ప్రణాళికలు సిద్ధం అయిన అనంతరం ఎస్టిమేట్లను తయారు చేసి వాటి అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ క్షేత్ర స్థాయిలో పర్యటించి దేవస్థానంలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, చేపట్టాల్సిన పనులను పరిశీలించారు.

అర్ధగిరి పర్యటనకు విచ్చేసిన కలెక్టర్ ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఛైర్మన్ రఘుపతి, ఇఒ మునిశేఖర్, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలను, సంజీవరాయ పుష్కరిణి తీర్థంను అందజేశారు. ఇదిలా వుండగా అర్ధగిరి ఆలయ సమీపంలో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలకు వేసవి ఉపశమనం కోసం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, జిల్లా పర్యటక శాఖ అధికారి నరేంద్రకుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్, డ్వామా అడిషనల్ పిడి మల్లికార్జున, ఎపిడి సుబ్రమణ్యం, ఎపిఓ బాల, అరగొండ సింగిల్‌విండో ఛైర్మన్ రంజిత్‌రెడ్డి, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుప్పం రూపురేఖలు మార్చుతున్న సిఎం చంద్రబాబు

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మే 14 ప్రభాతవార్త**



సిఎం చంద్రబాబునాయుడు కుప్పం పట్టణ రూపురేఖలు మార్చుతున్నారని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం రాత్రి స్థానిక ఏరియా ఆస్పత్రి సర్కిల్, గుడుపల్లె సర్కిల్ తదితర ప్రాంతాల్లో నూతన హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం పట్టణంలో 22కోట్లతో స్టేడియం నిర్మాణం, 5కోట్లతో స్మశాన వాటికలో ఎల్‌పిజి బర్నింగ్ యూనిట్, కుప్పం బస్టాండ్‌లోని జమీా ఒదారు పార్కు 10కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. త్వరలోనే డికెపల్లి పార్కు అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఇటీవలే 40కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. కుప్పాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడం సిఎం చంద్ర బాబు ఆశయమన్నారు. ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం, కౌన్సిలర్లు జిమ్‌దాము, సురేష్, సోమశేఖర్, జనసేన ఇన్‌చార్జ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓచే రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

**శాంతిపురం, మే 14 ప్రభాతవార్త**



మండలంలోని చెంగుబళ్ల పంచాయతీ శివకురుబూరు గ్రామంలో ఆగిపోయిన సిసి రోడ్డు పనుల ప్రాంతంను ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ పరిశీలించారు. రోడ్డు పైభాగంలో హంద్రీ-నీవా కాలువ ఉండడంతో పాటు పల్లపు ప్రాంతంలో నీళ్లు నిలిచి గ్రామస్తులకు అసౌకర్యంగా మారిందని గుర్తించామన్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైన్లు నిర్మించేందుకు తగు ప్రతిపాదనలు రూపొందించడంతో పాటు అసంపూర్తి రోడ్డు నిర్మాణంను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యదర్శి ప్రభాకర్, పిఎసిఎస్ ఛైర్మన్ గోపాల్, శివకుమార్ పాల్గొన్నారు.

## ట్యాంకరుతో మంచినీటి సరఫరాకు చర్యలు

**శాంతిపురం, మే 14 ప్రభాతవార్త**



మండలంలోని వడగాండ్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారంకు ట్యాంకరుతో నీటి సరఫరాకు చర్యలు చేపడ్తామని ఎంపిడిఓ ఎపిఆర్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అనికెర పంచాయతీలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. శెట్టిపల్లిలో తాగునీటి బోరు మోటారు కెపాసిటీ పెంపుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నూతన పైపులైను ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని కార్యదర్శి వనితను ఆదేశించారు.దీప, నేతలు రమేష్, మునిరెడ్డి, రమేష్‌రెడ్డి, మునిరత్నం పాల్గొన్నారు.

## మా గోడు పట్టించుకునే వారే లేరా ?..

**పాలసముద్రం, మే 14 ప్రభాతవార్త:**




మండలంలోని మేజర్ పంచాయతీ అయిన పాలసముద్రం గ్రామపంచాయతీ సచివాలయంలో గత 15 రోజులుగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదు. ఇక్కడున్న డిజిటల్ అసిస్టెంట్ ప్రసవ సెలవుతో వెళ్లడంతో అప్పటినుంచి ఇప్పటివరకు ఆమె నిర్వర్తిస్తున్న బాధ్యతలు ఎవరికి అప్పగించలేదు. ప్రస్తుతం పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు కుల దృవీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు. అదేవిధంగా రైతులకు అవసరమైన వన్ బి, మరణ ధ్రువీకరణ పత్రాలు, జనన ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు గత 15 రోజులుగా సచివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరుఎత్తినట్టు ఉన్నారు. ప్రస్తుత మండల అభివృద్ధి అధికారికి ఎన్నిసార్లు చెప్పినా ఆయనలో ఎలాంటి కదలిక లేదు దున్నపోతుపై వర్షం పడినట్టే వ్యవహరిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ప్రజల సౌకర్యార్థం తక్షణమే చిన్న పంచాయతీ ల సచివాలయల నుండి సిబ్బందిని డిప్టేషన్ పై మార్చి ప్రజల అవసరాలు తీర్చాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పాకాల మండలంలో ఆర్డీఓ ఆకస్మిక తనిఖీ

- నెలాఖరులోగా జనగణన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం

**పాకాల, మే 14, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ సెన్సస్ సీసీఓ ఆదేశాల మేరకు జనగణన (సెన్సస్) ప్రక్రియను వేగవంతం చేసేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) గురువారం పాకాల మండలంలోని పలు గ్రామాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫకీర్‌పేట, పాకాల, ఉప్పరపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న జనగణన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియలో కొన్ని ప్రాంతాల్లో గణాంకాల నమోదు ఆశించిన స్థాయిలో లేదని, ముఖ్యంగా కొన్నిచోట్ల పాయింట్ల శాతం తక్కువగా నమోదవుతున్నట్లు జిల్లా యంత్రాంగం గుర్తించిన నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా పెండింగ్‌లో ఉన్న జనగణన పనులన్నింటినీ పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, సెన్సస్ సిబ్బంది, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి నిర్ధారణ శిబిరం

**గుడిపాల, మే 14 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 189 కొత్తపల్లి గ్రామంలో గురువారం టిబి స్క్రీనింగ్ అన్ వీల్స్ కార్యక్రమం ఉచిత టిబి వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. గుడిపాల మండల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సంధ్య, డాక్టర్ చంద్రమహేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు అత్యాధునిక వైద్య పరీక్షలకు అందుబాటులోకి తీసుకువచ్చి నిర్వహించారు. ఈ శిబిరానికి హాజరైన వారిలో సుమారు 102 మందికి గల్ల పరీక్షలు, మొబైల్ ఎక్స్‌రేలు నిర్వహించారు. అలాగే అపోలో ఆసుపత్రి వారి సాంకేతిక సహకారంతో 102 మంది అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భండా క్టర్లు సంధ్య, చంద్రమహేష్‌లు మాట్లాడుతూ టిబి వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని, రెండు వారాల కంటే ఎక్కువ రోజులు దగ్గు, జ్వరం వుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధిని ముందుగానే గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాలసూర్యనారాయణ, డిపిఎంఓ కృష్ణ, టిబి సూపర్‌వైజర్లు మోహన్, ప్రసాద్‌రెడ్డి, ప్రకాష్, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల కార్మికుల నమోదు

**పెనుమూరు, మే 14 ప్రభాతవార్త:**



ఇతర రాష్ట్రాల నుండి స్థానికంగా వచ్చి ఫ్యాక్టరీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల వివరాలను ఫ్యాక్టరీల యాజమానులు పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ శ్రీనివాసులు కోరారు. ఇతర రాష్ట్రాల నుండి ఎక్కువ సంఖ్యలో కూలీలు మండల పరిధిలో భవన నిర్మాణ కూలీలు, హోటళ్ళు, ఇసుక బట్టీలు, గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇళ్ళల్లో సేవకులుగా విధులు నిర్వహిస్తున్నారని, సత్వరం వారు తమ వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ విషయంను ప్రతి యాజమాని, కాంట్రాక్టర్, బాధ్యులైన వ్యక్తులు చట్టపరమైన బాధ్యతగా తీసుకోవా లన్నారు. గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర ప్రదేశాల్లో పని చేస్తున్న కార్మికులను సంబంధిత యాజమానులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి హాజరు పరచాలన్నారు. అలాగే ఆయా కార్మికుల పూర్తి వివరాలను పోలీసు శాఖ నిర్ధేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించాలన్నారు. కార్మికుల వివరాలను యాజమానులు, కాంట్రాక్టర్లు సమర్పించకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## కాణిపాకంలో ఘనంగా ప్రదోష పూజ

**కాణిపాకం, మే 14 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ మరకదాంబిక సమేత మణికం శేశ్వరాలయంలో గురువారం సాయం త్రం ప్రదోష పూజలు ఘనంగా నిర్వ హించారు. త్రయోదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రదోష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి మూల విరాట్‌కు, స్వామి వారి వాహనం నందికి ఏక కాలంలో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

**కుప్పం, మే 14 ప్రభాతవార్త**

స్థానిక కొత్తపేట కూర్మాయిపురం హరిజనవాడకు చెందిన తెదేపా కార్యకర్త సత్య అంత్యక్రియల నిమిత్తం



కొత్తపేట టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ అప్పు (ముఖేష్) పదివేల రూపాయల ఆర్థికసాయం అందించారు. సత్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. వికలాంగ పెన్షన్ ద్వారా ఇతను జీవనం సాగించేవాడు. కుటుంబసభ్యులు సత్య యొక్క అంత్యక్రియల ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట పరిధిలో పార్టీలకు అతీతంగా ఎవరైనా నిరుపేదలు మృతి చెందితే వారి అంత్యక్రియలకు తనవంతు సాయం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సుకుమార్, బూత్ ఇన్‌చార్జ్,యువనేత రాహుల్‌కుమార్, శివకుమార్, అలిగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనాల పార్కింగ్‌కు స్థల పరిశీలన

**కుప్పం, మే 14 ప్రభాతవార్త**



కుప్పంలో జరిగే శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్‌కు అవసరమైన స్థలాలను గురువారం మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ జిమ్‌దాము పరిశీలించారు. స్థానిక ఆర్‌ఆర్ లి ంకు రోడ్డులో ఉన్న ఖాళీ స్థలంలో వాహనాల పారి ్కంగ్ భక్తులకు అనువుగా ఉంటుందని గుర్తించారు. అక్కడ భక్తులు వాహనాలు నిలుపుకునేలా చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## అభివృద్ధి..సంక్షేమం సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ - తెదేపాలోకి ఇరవై కుటుంబాలు చేరిక !!

**రామకుప్పం, మే 14 ప్రభాతవార్త**



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉని ్సగానిపల్లి పంచాయతీ లింగాపురంలో వైకాపాకు చెందిన ఇరవై కుటుంబాలు తెదేపాలో చేరాయి. ఈసందర్భంగా వారికి ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు, మ ంత్రి నారా లోకేష్‌ల చొరవతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కుప్పంలోనే ఇప్పటివరకు 7203కోట్లతో భారీ పరిశ్రమలు వచ్చాయన్నారు. తద్వారా 40వేలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అతి త్వరలోనే సిఎం చంద్రబాబునాయుడు రామకుప్పం మండలంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు శంకుస్థాపన చేస్తారని తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త, నేతలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, నేతలు మునస్వామి, ప ట్ర నారాయణ, వెంకటరమణ, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, గుర్రప్ప, వెంకటరామగౌడు, కామరాజునాయక్, రామూర్తి, చిన్నికృష్ణ, చలపతి, కృష్ణప్ప, మనోహర్, రఘు, శంకరాచలం, నాగభూషణం, బాలకృష్ణ, ఆదిల్, కృష్ణారెడ్డి, సుభాష్, మహేంద్రనాయుడు, మనేష్, గీతమ్మ పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో నూతన బోరును ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు

## సిబిఎస్ఈ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 'బృందావన్' మొదటిస్థానం

**చిత్తూరురూరల్, మే 14 ప్రభాతవార్త:**



చిత్తూరుపట్టణం సంతపేట నాగాలమ్మ గుడి సమీపంలో వున్న బృందావన్ సెకండరీ పాఠశాల విద్యార్థులు సిబిఎస్‌సి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 100శాతం ఫలితాలను సాధించి సిబిఎస్‌సి కళాశాలలో మొదటిస్థానంలో నిలచిందని ప్రిన్సిపాల్ శైలజకుమారి, డైరెక్టరు ప్రియతేజలు తెలిపారు. సోఫియా ఖానం మహబూబ్ బషీర్ 91%, మానీష్ 85%, లక్ష్మీ 82.2%, కీర్తన 81% ఫలితాలను సాధించారన్నారు. కాగా ప్రిన్సిపాల్, డైరెక్టర్లు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సిబిఎస్ఈ ఫలితాల్లో విజయం విజయభేరి

**చిత్తూరురూరల్, మే 14 ప్రభాతవార్త:**



చిత్తూరు జిల్లా సుందరరాజ పురంలోని విజయం సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులు సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ బోర్డు ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి 100శాతం ఉత్తీర్ణత సాధించారని విద్యాసంస్థల అధినేత డా.యం.తేజోమూర్తి తెలిపారు. పిసిఎం విభాగంలో కెకె శరవనన్ 88శాతం మార్కులతో ప్రథమస్థానంలో నిలవగా టి ప్రణవ్ 86శాతం, ఎస్ఎం సల్మాన్ 81శాతం, కెఎస్ విఘ్నేష్ 81శాతం మార్కులు సాధించారన్నారు. పిసిబి విభాగంలో కె యజ్ఞేశ్వర్ 77శాతం, వై చారుహాసిని 77శాతం,ఎం నవ్యతేజస్విని 76శాతం, కె మధుప్రియ 76శాతం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని తేజోమూర్తి ప్రత్యేకంగా అభినందంచారు.

## నియోజకవర్గ మహానాడును విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

**చిత్తూరురూరల్, మే 14 ప్రభాతవార్త:**



చిత్తూరు సంతపేట, జిజెఎం సుఖీభవ కళ్యాణ మండపంలో ఈనెల 15వ తేది శుక్రవారం నిర్వహించనున్న చిత్తూరు నియోజకవర్గ స్థాయి మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలు జిల్లా పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌చౌదరి, చుడా ఛైర్‌పర్సన్ కఠారిహేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు తదితరులతో కలసి నియోజకవర్గ మహానాడు నిర్వహణ, నియోజకవర్గ స్థాయిలో చర్చించాల్సిన అంశాలు, తీర్మాణాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అలాగే కమిటీలకు చేయవలసిన పనులు తదితరవాటిపై దిశానిర్దేశం చేసి, నియోజకవర్గపరిధిలోని గుడిపాల, చిత్తూరు రూరల్, అర్బన్ ప్రాంతాలనుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున మహానాడులో పాల్గొనేలా సమాయత్తం చేయాలన్నారు.

## గంగజాతరకు భారీ బందోబస్తు

డిఎస్పీ దేగల ప్రభాకర్

**పలమనేరు, మే 14, ప్రభాతవార్త:**



పలమనేరులో అత్యంత వైభవంగా జరిగే గంగజాతరకు 300 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ దేగల ప్రభాకర్ తెలిపారు. గురువారం స్థానిక డిఎస్పీ కార్యాయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లుకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే తాటతీస్తామని హెచ్చరించారు. గత ఏడాది అల్లర్లు పాల్పడిన వారిని ముందు జాగ్రత్తగా బైండోవర్ చేశామన్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అందరూ సహకరించాలని సూచించారు. అడుగడుగునా సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని 24/7 ప్రకారం అనుక్షణం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 14న రాత్రి 12 గంటల నుండి అమ్మవారి శిరస్సు ఊరేగింపు ప్రారంభమై 15న తెల్లవారు జామున గంగమ్మగుడి వరకు సాగుతుందన్నారు. జాతర సందర్భంగా అమ్మవారి విశ్వరూప దర్శనం ఎలాంటి తొక్కిసలాట లేకుండా చూడాలన్నారు, అలాగే ఈ నెల 16న ఉదయం గంగమ్మ జలధి రోజు కూడా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. దొంగలు ఉంటారు జాగ్రత్త అని ముఖ్యంగా మహిళలు తమ విలువైన బంగారు, వెండి నగలు నగలు ధరించి రావద్దని సెల్‌ఫోన్లు ఇతర విలువైన పరికరాలు తీసుకు రాకుండా అమ్మవారిని దర్శించుకోవాలని హెచ్చరించారు. అలాగే గంగ జాతర సందర్భంగా రద్దీని దృష్టిలో వుంచుకొని ట్రాపిక్ మళ్లించినట్లు తెలిపారు. గంగమ్మగుడి వీధిలో ఎలాంటి వాహనాలు అనుమతించబోమని కేవలం కాలి నడకన మాత్రమే వెళ్ళాలని సూచించారు.

## రేపటి నుంచి ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం

**కుప్పం, మే 14 ప్రభాతవార్త**

ప్రజాపిత బ్రహ్మకుమారీఈశ్వరీయ విశ్వవిద్యాలయం స్థాపించి తొంభై ఏళ్లు పూర్తయిన సందర్భంగా కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శన ం ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహకులు సరోజిని తెలిపారు. ఈనెల 16-20తేదీల మధ్య ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. నలభై అడుగుల వాయులింగ దర్శనం, సహస్ర శివలింగ దర్శనం, ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన, కుంభకర్ణుని జాగృతి చేయుట కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కుప్పం ఆర్‌ఆర్ లింక్‌రోడ్డులో అగ్నిగుండం స్థలం వెనుక ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఈఏపీ సెట్ కు 94.64 శాతం హాజరు

**తిరుపతి విద్య, మే 14 ప్రభాతవార్త**

జిల్లాలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఏపీ ఈఏపీ సెట్2026 (ఎంసెట్) ప్రశాంతంగా జరుగుతోందని కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మూడవ రోజు జిల్లాలో ఏర్పాటు చేసిన 5 పరీక్షా కేంద్రాలలో ఇంజనీరింగ్ స్ట్రీమ్ ప్రవేశ పరీక్షకు 94.64 శాతం మంది హాజరయ్యారని తెలియజేశారు. ఉదయం 9గంటల నుంచి 12వరకు జరిగిన తొలి సెషన్ పరీక్షకు 981 మందికి గాను 922మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు జరిగిన పరీక్షకు 1331 మందికి గాను 1266మంది హాజరయ్యారని వెల్లడించారు. శుక్రవారం జరగనున్న పరీక్షకు సుమారు 2వేలమంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ఎన్టీఏని తక్షణం రద్దు చేయాలి

**తిరుపతి విద్య, మే 14 ప్రభాతవార్త**




నీట్ ప్రశ్నాపత్రాల లీకేజికి ప్రధాన కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని తక్షణం రద్దు చేయాలని ఏఐడీఎస్ఓ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మార్పల్లి సర్కిల్లో పెద్ద ఎత్తున దర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నీట్ ప్రశ్నా పత్రం లీక్తో ఎంతో మంది విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖా మంత్రి దీనిపై స్పందించాలని, లీకేజ్కి కారకులైన వారిని వెంటనే గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ జోనల్ కమిటీ అధ్యక్షులు తేజశ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్, నాయకులు మొబీనా, మహేష్ జాన్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే నయం చేయవచ్చు

**తొండవాడలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు**

**రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ లింగుట్ల**

**చంద్రగిరి, మే 14 ప్రభాతవార్త:**

ప్రాథమిక స్థాయిలోనే గుర్తించగలిగితే క్యాన్సర్ను నయం చేయవచ్చని రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ లింగుట్ల అన్నారు. తొండవాడ, పాత పంచాయతీ కార్యాలయంలో గురువారం యూనివర్సల్ కాస్మిక్ ఎనర్జీ ఎన్జిఓ, ఎస్వీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ సెంటర్ (టాటా క్యాన్సర్ ఫౌండేషన్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి వారి ఉమ్మడి ఆధ్వర్యంలో కాన్సర్ పట్ల అవగాహన, 20 ఏళ్ళ నుండి 60 ఏళ్ళ వరకు గల పురుషులు, మహిళలకు ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో దివంగత రతన్ టాటా పునాది వేసి స్థాపించిన టాటా క్యాన్సర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో వున్నట్లు తెలిపారు. క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఆధ్వర్యంలో డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ రవికుమార్ అంకితబావంతో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, టిడిపి నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి, జనసేన నాయకుడు తపసి మురళిరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లం దీపిక రెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ డాక్టర్ సాయి దేదీప్య, ఎన్జిఓ సెక్రటరీ పి.భానుశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## యధేచ్ఛగా ఎగువ గుట్ట కబ్జా

**రామచంద్రాపురం, మే 14 ప్రభాతవార్త:**



యధేచ్ఛగా ఇటాచీతో చదును చేసి ఎగువ గుట్టను కబ్జా చేస్తున్నారు. బొప్పరాజుపల్లి – నూతుగుంట పల్లి ప్రధాన రహదారికి ఆనుకుని వున్న ఎగువ గుట్టను నూతుగుంట పల్లి హరిజనవాడకు చెందిన కొంతమంది దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని వున్న ఈ గుట్టలో గత 15 రోజులుగా ఇటాచీతో చదును చేస్తున్నా రెవెన్యూ అటువెపు కన్నెత్తికూడా చూడకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాధి రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను పట్టపగలే చదును చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవడానికి 10 అడుగులు స్థలాన్ని ఆక్రమించుకుంటే కేసులతో వేధించే రెవెన్యూ అధికారులు ఎకరాలు చదును చేస్తున్నా పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటాచీని సీజ్ చయడంతో పాటు కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నాయుడు మొబైల్స్లో వివో ఎక్స్300ఎఫ్ఈ అల్ట్రా మొబైల్ ఆవిష్కరణ

**తిరుపతి విద్య మే 14 ప్రభాతవార్త**




తిరుపతిలోని స్థానిక తిలక్ రోడ్డు లో ఉన్న నాయుడు మొబైల్స్ షో రూమ్ లో వివో ఎక్స్300ఎఫ్ఈ అల్ట్రా స్మార్ట్ఫోన్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఖ్యాతి పొందిన వర్షతో పాటు వివో సంస్థ రాష్ట్ర విభాగ అధికారి అజాద్,సిటీ మేనేజర్ నరేష్, రిటైల్ విభాగ బృందం హాజరయ్యారు.కొత్తగా విడుదలైన ఈ మొబైల్ అత్యాధునిక చిత్రీకరణ సౌకర్యాలతో వినియోగదారులను ఆకట్టుకుంటోంది. ఫోటోలు, వీడియోలు మరింత స్పష్టంగా చిత్రీకరించే విధంగా సరికొత్త సాంకేతికతతో దీన్ని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు.వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక రుణ సదుపాయాలు, నగదు తిరిగి పొందే ఆఫర్లు కల్పిస్తున్నట్లు తెలిపారు.అదనంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై స్మార్ట్ చేతి గడియారం , వైర్లెస్ ఇయర్ బడ్స్ ఉచితంగా అందజేస్తున్నారు.తిరుపతి ప్రజలు ఈ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నాయుడు మొబైల్స్ యాజమాన్యం కోరింది.

## పరశురామేశ్వరుని సేవలో ఇఓ

**ఏర్పేడు,మే 14 ప్రభాతవార్త**



ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు పూజలు జరిపించుకున్నారు. ఇటీవల ఆలయ కుంబాభిషేకం జరిపారు.ఈ కార్యక్రమాలకు హాజరుకాలేని ఇఓ వెంకటేశులు గురువారం ఆలయాన్ని సందర్శించారు. వారికి ఆలయ ముఖ ద్వారం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తలగిరినాయుడు, వేదపండితులు వంశీకృష్ణలు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం తరువాత వారికి ఆలయ మర్యాదలతో స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఉద్యోగుల సమస్యలపై ఈఓకు విజ్ఞప్తి

**తిరుపతి,మే 14ప్రభాతవార్త:**



టిటిడిలో ఉద్యోగులు పలు రకాలుగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యోగసంఘాల నాయకులు ఈఓ ముద్దాడ రవిచంద్రకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో ఈఓ ముద్దాడ రవిచంద్రను కలసి ఉద్యోగుల హెల్త్ స్కిం సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇంకా ఉద్యోగులకు ఇంటి స్థలాల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, కారుణ్య నియామకాలను త్వరగా భర్తీ చేయాలని కోరారు.

గత కొంతకాలంగా ప్రమోషన్ లు పెండింగ్ లో ఉడడంతో అర్హత ఉండి కూడా పదోన్నతులు పొందకుండానే పదవీ విరమణ చేస్తున్నారు కావున త్వరగా శివీళి సమస్య పరిష్కరించి అన్ని విభాగాల్లో ప్రమోషన్ లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రమోషన్లు, ఇంజనీరింగ్, క్యాంటీన్, ట్రాన్స్ పోర్ట్, టెక్నికల్, వాటర్ ఎలక్ట్రికల్ ,గార్డెన్ విభాగాలలో ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, ఆఫీస్ సబార్డినేట్ల కొరత కారణంగా పని భారం అధికంగా ఉన్నందున వెంటనే ఆఫీస్ సబార్డినేట్ల నియామకాలు చేయాలని కోరారు. గత రెండు పీఆర్సీల నుండి పెంచని పిలిగ్రిమ్స్ అలవెన్స్ ప్రస్తుతం ఉన్న .2,500 రూపాయలు నుండి ఐదువేల రూపాయలకు పెంచాలని సూచించారు. గోల్కొండ వెంకటేశం, నైనార్ పద్మనాభం, కాటా గుణశేఖర్, పి.రాము, పట్నం దయాకర్, ఎస్.వెంకటముని రాజు, కోనేటి బాలాజీ, కె. శ్రీనివాసులు, శివయ్య, బి. హనుమంత రెడ్డి, మునికిరణ్ కుమార్, కె. ధనంజేయులు, మధుసూదన్ రావు, రాజా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మానగర్కు మహర్దశ.. వెల్నెస్ సెంటర్కు భూమిపూజ

**రేణిగుంట, మే 14 ప్రభాతవార్త**



రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ పద్మా నగర్లో సుమారు 40 లక్షల రూపాయల నిధులతో గురువారం వెల్నెస్ ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాలకు సంయుక్తంగా భూమి పూజ చేశారు. ఇటీవల కాలం లో పద్మా నగర్, కొత్త కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆ ప్రాంతవాసులు తెలియజేస్తున్నారు. కాలనీలలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న వెల్నెస్ ఆరోగ్య కేంద్రానికి అదేవిధంగా అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రమేయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని టిడిపి సీనియర్ నేత జి పాలెం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అతి తొందరలో దాదాపు 68 లక్షల రూపాయల వ్యయంతో పాపా నాయుడు పేట రోడ్డు నుండి పద్మా నగర్ ఎస్సీ కాలనీ వరకు తారు రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్య రెడ్డి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, జి పాలెం టిడిపి సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, స్థానిక నేతలువిశ్రాంతరైల్వే ఉద్యోగి శ్రీనివాసులు, అరుణ తదితరులతోపాటు కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులంటే అంత అలుసా?

**ఎంపీటీసీల సూటి ప్రశ్న.....**

**రేణిగుంట మే 14 ప్రభాతవార్త**



రేణిగుంట ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో రవిచంద్ర పర్యవేక్షణలో తహసిల్దార్ శ్యాం ప్రసాద్ సమక్షాన సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై చర్చలు జరిగాయి. విద్యుత్ సమస్యపై ఎంపీటీసీ ఆనందరావు తదితరులు అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని ట్రాన్స్కో అధికారులు హామీ ఇచ్చారు. వేసవి కాలం దృష్ట్యా మండలంలో మంచినీటి సమస్య లేకుండా చేయాలని సభ్యులంతా సంయుక్తంగా కోరారు. ముఖ్యంగా అధికారులు ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఏం జరుగుతుందో ఎంపీటీసీలకు తెలియకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, మండల కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో కొత్త ఎంఎస్సీ కోర్సు ప్రారంభం

**తిరుపతి విద్య, మే 14 ప్రభాతవార్త**



తిరుపతిలోని నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో నూతనంగా ప్రవేశపెట్టిన రెండేళ్ల పీజీ కోర్సు "ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటర్ మోడలింగ్" సిలబస్ రూపకల్పనపై కీలక సమావేశం నిర్వహించారు. తిరుపతి ఐఐటీ, హైదరాబాద్ జేఎన్టీయూ, వరంగల్ నిట్, ఎస్వీయూ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రముఖ విద్యావేత్తలు బోర్డ్ ఆఫ్ స్టడీస్–మ్యాథమెటిక్స్ కార్యాలయంలో సమావేశమై 202627 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభంకానున్న ఈ కోర్సు పాఠ్యప్రణాళికను సమగ్రంగా చర్చించి ఆమోదించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిన ఈ కోర్సు ఎన్ ఎస్ యూ–ఐజిఓయూఎన్ఏ అవగాహన ఒప్పందంలో భాగంగా రూపొందించబడింది. ప్రొఫెసర్ వి. శ్రీహరి రావు పర్యవేక్షణలో రూపొందిన ఈ కోర్సు ద్వారా అంతరిక్ష విజ్ఞానం, డైనమిక్ సిస్టమ్స్, ఏఐ ఆధారిత ప్రిడిక్టివ్ మోడలింగ్ రంగాల్లో విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. భారతీయ విజ్ఞాన వ్యవస్థను ఆధునిక విజ్ఞానంతో మేళవిస్తూ రూపొందించిన ఈ ప్రోగ్రామ్ ద్వారా అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు వెల్లడించారు.

# తిరుపతి డివిజన్

## రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామంగా మల్లంగుంట

**-'ఒకనెల-ఒక గ్రామం-నాలుగు సందర్శన'లో తహశీల్థార్ జనార్ధన్రాజు**

**తిరుపతిరూరల్, మే 14 ప్రభాతవార్త:**



గ్రామాలను పూర్తిగా రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలుగా తీర్చిద్దిడమే ప్రభుత్వ లక్ష్యమని తిరుపతిరూరల్ తహశీల్థార్ జనార్ధన్రాజు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలోనే భూ, రెవెన్యూ సమస్యలను తక్షణం పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన 'ఒకనెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా గురువారం మల్లంగుంట నిర్వహించారు. గత వారం అందిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. ఒక్కో గ్రామలంలో ప్రతినెల కార్యక్రమాన్ని నాలుగు దశల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. మొదటి గురువారం ఫిర్యాదుదారుల నుంచి అర్జీల స్వీకరణ, రెండో గురువారం అర్జీలపై విచారణ, మూడో గురువారం చర్యలు, నాలుగో గురువారం పరిష్కార వివరాలను వెల్లడితో పాటు సమస్యల నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి.సి.రఘువర్మ, విఆర్వో యోగనందబాబు, సర్వేయర్ నిఖిల్, పంచాయతీ కార్యదర్శి ముత్యాల లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

### రిక్షా కాలనీ వాసుల ఆవేదన

ఇదిలా ఉండగా రిక్షా కాలనీలోని 58 మంది లబ్దిదారులకు 2013లో ఇంటిపట్టాలు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు స్థలం చూపించలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గత గురువారం తహశీల్థార్కు వినతిపత్రాలు సమర్పించి, న్యాయం చేయాలని కోరారు. దీనిపై తహశీల్థార్ స్పందిస్తూ కోర్టు పరిధిలో ఉందని తెలిపారు.

## వైభవంగా ఈశ్వరాపురంలో గంగజాతర

**పుత్తూరు రూరల్, మే 14 ప్రభాతవార్త:**



పుత్తూరు మున్సిపల్ పరిధి ఈశ్వరాపురం గ్రామంలో గంగజాతర వేడుకలు వైభవంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి అమ్మవారిని బంకమట్టితో తయారు చేసి వివిధ పుష్పాలతో అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. గురువారం వేకువజామున అమ్మవారిని మండపంలో కొలువు తీర్చారు. గంగమ్మ మండపం వద్ద భక్తులు పిండి దీపాలు పెట్టి పొంగళ్లు పెట్టి కుంభాలు వేసి పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో పలు చోట్ల అమ్మవారి ప్లెక్సీ బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే గంగమ్మ మండపం వద్ద చలువ పందిళ్ల ఏర్పాటు చేశారు. గ్రామంలో వీధులన్నీ విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించారు. భక్తులు గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

## నంది వాహనంపై శ్రీ కామాక్షిదేవి, సదాశివేశ్వరుడు

**పుత్తూరు రూరల్, మే 14 ప్రభాతవార్త:**

పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం నంది ప్రదోషం సందర్భంగా శ్రీ కామాక్షిదేవి శ్రీ సదాశివేశ్వర స్వామిని నంది వాహనంపై ఆలయ ప్రదక్షిణం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయంలోని శ్రీ కామాక్షిదేవికి శ్రీ సదాశివేశ్వర స్వామికి అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో పరివార దేవతలు కూడా ప్రత్యేక అభిషేకం చేశారు. సాయంత్రం శివుని వాహనమైన నందీశ్వరుడికి అభిషేకాలు, అలంకరణలు అర్చనలు చేశారు. భక్తులు స్వామి, అమ్మవార్లకు కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేశారు.

## గంగమ్మను దర్శించుకున్న పలువురు నాయకులు

**సత్యవేడు, మే 14 ప్రభాతవార్త:**






సత్యవేడు పట్టణంలోని గంగమిట్ట వద్ద మహిషాసుర మర్దిని స్వరూపంగా కొలువుతీరిన గంగమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ధనశేఖర్ దర్శించుకున్నారు. గంగజాతరను పురస్కరించుకుని గురువారం స్థానిక జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి వెంకటనాగరాజు వెంట రాగా హైకోర్టు న్యాయమూర్తి ధనశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి గంగమిట్ట వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు అడ్వకేట్ గోపినాథ్ న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి ధనశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు గోపినాథ్ న్యాయమూర్తికి అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. అలాగే నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్రెడ్డి దంపతులు గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు శివకుమార్, నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ మురళి(చికెన్ చిన్న) మోహన్రెడ్డి, సునీల్జైన్ తదితరులు వెంట రాగా కూరపాటి శంకర్రెడ్డి దంపతులు గంగమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## గంగమ్మను దర్శించుకున్న నూకతోటి రాజేష్

**సత్యవేడు, మే 14 ప్రభాతవార్త:**




సత్యవేడు గంగజాతర నేపథ్యంలో మహిషాసుర మర్దిని స్వరూపంగా పట్టణంలోని గంగమిట్ట వద్ద కొలువుదీరిన అమ్మవారిని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి నూక తోటి రాజేష్ దర్శించుకున్నారు. గురువారం ఆయన వైసీపీమండల కన్వీనర్ సుశీల్కుమార్రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు బిరేంద్రవర్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిరంజన్రెడ్డి, వైస్ ఎంపీపీ సరవణ, బెల్ట్ రమేష్, సెంథిల్కుమార్, సోమశేఖర్, పళని,శ్రీధర్రెడ్డి, భానుప్రకాష్రెడ్డి, ధనపాల్ తదితరులతో కలసి గంగమ్మను దర్శించుకుని పూజలు చేశారు.

## పరిశుభ్రత మనందరి బాధ్యత

**-ఇంచార్జి కమిషనర్ శారదా దేవి**

**తిరుపతి,మే 14ప్రభాతవార్త:**



మన ఇంటితో పాటు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిదని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అన్నారు. గురువారం ఉదయం నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్, అక్కారాంపల్లి నలంద స్కూల్, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. నగరంలో పరిశుభ్రత పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని తెలిపారు. నగరంలోని ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారని దీని పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వలన అపరిశుభ్రత ఎక్కువవుతోందని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సర్వేయర్ కోటేశ్వరరావు, టీపీఓ వంశీ, స్వర్ణ వార్డు కార్యదర్సులు, తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



సూళ్ళూరుపేట, మే 14 (ప్రభాతవార్త): సూళ్ళూరుపేటలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్ళూరుపేట పార్ నూతన కార్యవర్గం గురువారం ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక శేషసాయి కళ్యాణమండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లైన్ ఎంజెఎఫ్ వెంకటేశ్వర్లు నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. లైన్స్ క్లబ్ చైర్పర్సన్ గా ఎం అరుణ్ కుమారి, వైస్ ప్రెసిడెంట్ గా వీవీ శివకుమార్, ఈ ఆదినారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ వసుంధర, కోశాధికారిగా మురళీధర్‌తో పాటు మరికొందరు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కొంత మంది నూతనంగా లైన్స్ క్లబ్ సభ్యత్వాన్ని స్వీకరించారు. అలాగే ఇటీవల పదవ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదుతో పాటు అందజేశారు. అనంతరం సాయి నగర్ గిరిజనులకు చీరలు, పురుషులకు దుస్తులు పంపిణీ చేశారు. పోలారు చెంగయ్య అనే ఒక వ్యక్తికి వినికిడి యంత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రీజియన్ లైన్స్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ డి.ఆదిశేష రెడ్డి, రీజనల్ చైర్మన్ బి.కృష్ణమూర్తి, లైన్స్ క్లబ్ సభ్యులు ఎన్ జానకి, బీవీ లలిత, అంకుల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## జనగణన ప్రక్రియను తనిఖీ



చిట్టమూరు, మే 14 ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గత 15 రోజులుగా జన గణన కార్యక్రమం శరవేగంగా జరుగుతుంది. ఈ క్రమంలో గురువారం అరవపాలెం పంచాయతీలో క్లస్టర్ 61లో జరుగుతున్న జన గణనను సూపర్వైజర్ గురవయ్య పరిశీలించారు. క్లస్టర్లో యెన్యుమ నేటర్గా పనిచేస్తున్న వివిపి సునందకు సూపర్వైజర్ గురవయ్య పలు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అరవపాలెం, ఎల్లసిరి పంచాయతీల్లో జనగణన చేస్తున్న సిబ్బంది ఈ నెలాఖరు లోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## ఫిర్యాదు రహిత గ్రామాలుగా మార్చడమే లక్ష్యం : తహసిల్దార్



వెంకటగిరి, మే 14 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఫిర్యాదు రహిత గ్రామములుగా తీర్చిదిద్దుటకు ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు. అన్ని సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ఈ కార్యక్రమును రూపొందించడం జరిగిందని చెప్పారు. ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శించడం కార్యక్రమం సిద్ధవరం గ్రామం నందు నిర్వహించడం జరిగినది. గ్రామంలోని పలు సమస్యలను ఫిర్యాదు రూపంలో తాసిల్దార్‌కు అందజేశారు. సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ విడత మండల స్థాయి అధికారులు అందరూ సిద్దవరం గ్రామంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి, ఆర్ఐ రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో...నాణ్యమైన విద్యా బోధన

**- జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో కెవిఎన్ కుమార్

బాలాయపల్లి, మే 14 ప్రభాతవార్త: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన బాలాయపల్లిలో బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి చేపట్టారు. ముందుగా బడి పిలుస్తుంది వాహనాన్ని జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. బాలాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం వరకు ర్యాలీ చేపట్టారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలు ప్రభుత్వ బడికి చలో చలో కరపత్రాలు అందజేశారు. బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం చేపట్టారు. ముందుగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మొక్కలు నాటారు. ఎం.ఈ.ఓ. కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఐఆర్పి ఫిజియోథెరపిస్ట్ యుపీ సరితకు నాలుగు నెలల నుంచి జీతాలు రాలేదని విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించిన 27 మంది విద్యార్థిని, విద్యార్థులను డిఈఓ శాలువాలతో సత్కరించి, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. డీఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు దీటుగా పనిచేస్తున్నాయని అన్నారు. చిన్నారులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. డిజిటల్ బోర్డుల ద్వారా ఉన్నత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు సాంస్కృతిక, సాంకేతిక నైపుణ్యాలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం, మధ్యాహ్నం భోజనం వంటి ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో ప్రవేట పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులకు చెప్పి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించినా ప్రయోజనం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకున్నారని అన్నారు. ఈ ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు కె.సుమతి, మంజుల, జాన్ పీటర్, కెవి రమణయ్య, రాజయ్య, శోభారాణి ఎంఈఓ ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత



వాకాడు, మే 14 ప్రభాతవార్త: మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలో గురువారం ఇంటి పెద్దలను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రెండు కుటుంబాలకు శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రోత్సాహకులు, ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధు కిరణ్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ఆలయ ధర్మకర్తలు మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఇరవై అయిదు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల అశోక్ కుమార్, నాసిన హరీష్, శిరీష, శ్రీరామసేన సభ్యులు హరీష్, శివకుమార్, వంశీ, పవన్, వినయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసిపి నేతల నియోజకవర్గ స్థాయి సమావేశం

వెంకటగిరి, మే 14 ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీ ఉదయం నియోజకవర్గ స్థాయి సమావేశం ఎన్‌జేఆర్ భవనం నందు నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంకు నియోజకవర్గంలో వెంకటగిరి మున్సి పాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొనాలని కోరారు. పలు అంశాలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు.

## ములాఖత్‌లో కెఎస్ఆర్‌ను కలిసిన వైసిపి నేతలు



పెళ్లకూరు, మే 14 ప్రభాతవార్త: మాజీ ఎన్‌డిడిసిబి చైర్మన్, వైయస్సార్ సిపి నేత కామిరెడ్డి. సత్యనారాయణరెడ్డి గత రెండు నెలలుగా నెల్లూరులోని సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. కలవకూరులోని ఇసుక రీచ్ వద్ద ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించినందుకు అక్కడున్న సిబ్బందిపై దాడి చేశారన్న కేసులో అరెస్ట్ అయిన కెఎస్ఆర్ తరువాత పలు కేసుల్లో ముద్దాయిగా రిమాండ్‌లో ఉండగా 2023లో జరిగిన ఒక కేసులో ఏడవ అదనపు సెషన్స్ కోర్టులో బెయిల్ డిస్మిస్ కావడంతో నిరాశ చెందిన వైసీపీ నేతలు గురువారం నాడు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతుందని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి రకరకాలుగా వేధిస్తుందని ఆ కోవలోనే పెళ్లకూరు మండలంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు సత్యనారాయణరెడ్డిపై అక్రమ కేసులు బనాయించి రకరకాలుగా వేధిస్తుందని, ఇలాంటి కేసులకు వైఎస్ఆర్సిపి పార్టీ భయపడే ప్రసక్తే లేదని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.

## పెళ్లకూరు స్వర్ణముఖిలో ఇసుక అరాచకం

**- ప్రశ్నిస్తే జైలు శిక్షా? - కామిరెడ్డి అరెస్టుపై వైసీపీ నిప్పులు**



పెళ్లకూరు, మే 14 ప్రభాతవార్త: పెళ్లకూరు మండలం కల్వకూరు గ్రామ పరిధిలోని స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన స్థానిక రైతులు, కార్యకర్తలతో కలిసి నదిలో జరుగుతున్న తవ్వకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్రమాలు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. క్వారీ నిబంధనల ప్రకారం మూడు అడుగుల మేర మాత్రమే ఇసుకను కూలీల ద్వారా తీయాల్సి ఉండగా, కాంట్రాక్టర్లు హిటాచీ, జేసీబీ వంటి భారీ యంత్రాలతో 20 నుండి 25 అడుగుల లోతు వరకు ఇసుకను తోడేస్తున్నారని చిందేపల్లి ఆరోపించారు. ప్రజా సమస్యలపై గొంతు ఎత్తిన పెళ్లకూరు మండలం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని గత రెండు నెలలుగా నెల్లూరు సెంట్రల్ జైల్లో అక్రమంగా మగ్గబెడుతున్నారని చిందేపల్లి అన్నారు. అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, దీనివల్ల సుమారు 10 నుండి 15 పంచాయతీల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు సత్యనారాయణ నాయుడు, హేమంత్, అనిల్, వెంకటేశ్వర్లు, స్థానిక రైతులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతర విజయవంతంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు



నాయుడుపేట, మే 14 ప్రభాతవార్త: మే నెల 5,6 తారీకుల్లో జరిగిన నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు తోపాటు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం వారు సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులను శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నానబాలసుబ్బారావు,కమిటీ సభ్యులు నిత్యా కృష్ణారెడ్డి,వినుకొండ ధనంజయ, ఆబోతుల బాబు, బాలుశెట్టి, ఆలయ పూజారి సురేష్, టిడిపి నాయకులు ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, వాకిరి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి, తాంబూలం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలుగు సాహితి మహాసభలకు పెనగలూరుకి ఆహ్వానం



వెంకటగిరి, మే 14 ప్రభాతవార్త: జూన్ నెల 6,7 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితి మహాసభలకు వెంకటగిరికి చెందిన భక్తకవి పెనగలూరుకి ఆహ్వానం పంపారు. జూన్ నెల ఆరు, ఏడు తేదీల్లో ప్రపంచ సాహిత్య తెలుగు మహాసభలను గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నారు. కవి సమ్మేళనం బాలకవి సమ్మేళనం, సాహిత్య సదస్సులు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం



బాలాయపల్లి, మే 14 ప్రభాతవార్త: మండలంలోని సాంబశివ నగర్ ఎస్టి కాలనీలో తుపాకుల శ్యామలమ్మకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. శ్యామలమ్మ ఇంటిలో లేని సమయంలో ఒక్క సారిగా ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటిలోని వస్తువులన్నీ కాలి బూడిద అయ్యాయి. తమను ఆదుకోవాలని బాధ్యతలు కోరారు.

## శ్రీ తిరుపతి గంగమ్మజాతరకు...పటిష్ట బందోబస్తు

**-జాతర ప్రాంతంలో సిసి కెమెరాలు..డ్రోన్‌లతో పర్యవేక్షణ**
**- భక్తుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్.. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు - జిల్లా ఎస్పీ తుషార్ డూడీ**



జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడీ

కుప్పం, మే 14 ప్రభాతవార్త : కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గ ంగమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయనున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కుప్పంలో పర్యటించి కుప్పం డిఎస్పీ పార్థసారథితో కలిసి అమ్మ వారి ఆలయం, అగ్నిగుండంప్రాంతం, బలిపీఠం, పట్టణం లోని కూడళ్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ తుషార్ డూడీ మాట్లాడుతూ జాతరకు తగిన పోలీసు సిబ్బందితో పాటు అదనపు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహణకు చర్యలు చేపడతామన్నారు. జాతర జరిగే ప్రాంతంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి కంట్రోల్‌రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తామన్నారు. అలాగే డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది 24గంటలపాటు విధుల్లో నిబద్ధతతో పనిచేస్తారన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్‌ను సైతం ఏర్పాటుచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడ్తామన్నారు. జాతరలో పిక్ పాకెటింగ్, ఆకతాయిల చేష్టల నివారణకు నిష్ణాతులైన క్రైమ్ బృందాలను ఏర్పాటుచేసి నిరంతరం నిఘా ఉంచుతామన్నారు. భక్తులకు మంచినీరు, వైద్య సేవలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు స్థానిక అధికారులతో సమన్వయం చేస్తామన్నారు. జాతర సమయంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడకుండా విఘాతం కలిగించకుండా జాతర సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఎస్పీ డాక్టర్ తరుణ్ పహ్వా, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, మాజీ సర్పంచ్ గోపీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు రోజులు పాటు రైల్వే గేటు మూసివేత

బాలాయపల్లి, మే 14 ప్రభాతవార్త : మండలం పరిధిలోని జయంపు రైల్వే గేటు మరమ్మత్తుల కారణంగా ఈ నెల 15వ తేదీ నుండి 16వ తేదీ వరకు రెండు రోజులు గేటు మూసి మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు గమనించి ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణించ వలసినదిగా వెంకటగిరి సెక్షన్ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఆర్ స్వామినాథన్ తెలిపారు.

## గ్రామాలను పరిశీలించిన కేంద్ర బృందం



కుప్పం, మే 14 ప్రభాతవార్త : మండలంలోని నాయనూరు పంచాయతీ గ్రామాలను ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం గురువారం పరిశీలించింది. కుప్పం బ్లాక్ నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్‌కు ఎంపికైన విషయం విదితమే. దీంతో కేంద్ర బృందం కంగుంది, నాయనూరు, పెద్దవంక గ్రామాల్లో పర్యటించింది. అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల అభిప్రాయాలను వీడియో రూపంలో తీసుకున్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కనీసవేతనాలమండలి సభ్యుడు శరవణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు రమ్యలక్ష్మి, నరేష్, మాజీ ఎంపిటిసి మురుగేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వైకాపా పాపాన్ని కడగలేరా...
## రెవెన్యూను నిలదీసిన ఎంఎల్‌ఏ



మహిళ నుంచి సమస్యలను వింటున్న ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి రూరల్,మే 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఐదేళ్ళ వైకాపా పాలనలో భూములను మింగేశారు.కోట్లు దండుకొని సామాన్యుల జేబులకు చిల్లులు పొడిచారు. నేడు నిరు పేదలు ఏళ్ళ తరబడి తాము అధికారానికి వచ్చిన తరువాత కూడా తిరుగుతున్నారు, విచారణలు జరిపి కూడా ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి రెవెన్యూ అధికారులను నిలదీశారు. గురువారం ఊరందూరు గ్రామంలో ప్రజా గ్రీవెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. పట్టణంలోని అగ్రహారానికి చెందిన ఓ పాల వ్యాపారి మహిళ తన భూములకు సంబంధించి ఎంఎల్‌ఏకి విన్నవించారు. ఈ సమస్యకు సంబంధించి కూటమి వచ్చిన తరువాత మీ దృష్టికి తెచ్చాను. రెవెన్యూ అధికారిని విచాచించమని మీరు ఆదేశించారు. ఈ భూములు తనవే అని విచారణలో కూడా తెలింది. మరి ఎందుకు న్యాయం చేయరని ఆమె ప్రశ్నించింది. దాంతో ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వెంటనే ఆర్‌డిఓతో చర్చించారు. విచారణ జరిపిన తరువాత కూడా ఆమె భూములు ఆమెకు స్వాధీనం చేయటంలో ఎందుకు జాప్యం అంటూ ప్రశ్నించారు. ఇలా అయితే ఎలా? ప్రభుత్వం నిరుపేదల సమస్యల పరిష్కారంలో స్పష్టంగా ఉంది. గతంలో వైకాపా నాయకులు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ తిష్టవేసారు. నిరుపేదల భూములను లాక్కున్నారు. కానీ కూటమి వచ్చిన తరువాత తాము స్పష్టంగా ఉన్నామని మీరు ఎందుకు పరిష్కారంలో జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పెన్షన్లు, మంచినీటి సమస్యలు, భూ వివాదాలకు సంబంధించి అర్జీలు కట్టలు కట్టలుగా వస్తున్నాయి. గురువారం రాజీవ్‌నగర్‌కు చెందిన గిరిజనులు తమకు పట్టాలు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అక్షింత కృష్ణయాదవ్‌లు పాల్గొన్నారు.

## గంగమ్మకు ఘనంగా పుట్టింంచి సారె



పలమనేరు, మే 14 ప్రభాతవార్త: గంగజాతర సందర్భంగా అమ్మవారికి పుట్టించిసారె ఘనంగా నిర్వహించారు. గురువారం గంగమ్మ పుట్టిల్లుగా భావించే వేణుగోపాల స్వామి గుడి వారసులు అన్ని కుల సంఘాలతో కలిసి వివిధ వేషధారణలతో మేళతాళాలు బ్యాండు వాయిద్యాలతో సారె తీసుకొని ఊరేగింపుగా వెళ్ళారు. వేణుగోపాల స్వామిగుడి నుండి బయలు దేరి గంగమ్మగుడి వద్ద అమ్మవారికి పసుపు కుంకుమలు సారె సమర్పించారు. మార్గమధ్యంలో సత్యగంగమ్మగుడిలో గ్రామదేవత సత్య గంగమ్మకు కూడా సారె అందజేశారు. అనంతరం గంగమ్మగుడి వద్ద అన్నదానం నిర్వహించారు. గంగచాటు నుండి ప్రతిరోజూ వివిధ కులసంఘాలు అభిషేకాలు పూజలు చేసి అన్నదానాలు చేశారు.

## గణనాధుడి సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, మే 14 ప్రభాతవార్త: ఎంపి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి గురువారం కుటుంబసమేతంగా శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి దేవస్థానం ఇఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో గాలి గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ ఆలయాల్లో సైతం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేద మండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు, ప్రొటోకాల్ అధికారులు పాల్గొన్నారు.

## కౌలు పొలం బావిలో మునిగి రైతు మృతి



తొట్టంబేడు,మే 14 ప్రభాతవార్త: మండలంలోని కురవకన్నేరి గ్రామంలో ఓ రైతు తన కౌలు పొలంలో పనులు చేసుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం లింగమనాయుడు పల్లి పంచాయతీలోని కురవకన్నేరి గ్రామానికి చెందిన మునస్వామి(37') పొలాన్ని కౌలుకు తీసుకొని జీవనం గడుపుతున్నారు. గురువారం ఉదయం ఆయన యథావిధిగా పొలం పనులకు వెళ్ళినట్లు కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. అయితే ఉదయం 11 గంటల వరకు మునస్వామి ఇంటికి తిరిగి రాకపోవటంతో కనిపించకపోవటంతో మునస్వామి తల్లి వెతుక్కుంటూ చూడగా పొలం వద్ద బావిలో మునస్వామి ధరించిన లుంగీ కనబడటంతో లబిదిబో అంటూ చుట్టుపక్కల వారిని పిలవగా వారు పరిశీలించి మునస్వామి బావిలోని బురదలో ఇరుక్కొని మృతి చెందినట్లు గుర్తించారు. శవాన్ని బయటకు తీసారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లోనే ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలు

## పంగూరులో బడి పిలుస్తోంది

ఏర్పేడు, మే 14 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం పంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో "బడి పిలుస్తోంది" కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి ఏ. దయాకర్ గురువారం నిర్వహించారు. పంగూరు గ్రామంలో ఐదు సంవత్సరముల వయసు ఉన్న పిల్లలను ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు ఒకటవ తరగతిలో నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, మంచి మౌళిక సదుపాయాలు ఉన్నాయని, పదవ తరగతి ఫలితాలలో కూడా రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించారని తెలియజేశారు. ఏర్పేడు మండల స్థాయిలో మొదటి ర్యాంకును పల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి. హేమ 576 మార్కులతో కైవసం చేసుకుందని తెలియజేశారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు తమ సమీప ప్రభుత్వ పాఠశాలల నందు తమ పిల్లలను నమోదు చేయించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు. అనంతరం వంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్ ఫోన్ల నందు "లీప్" ఆండ్రాయిడ్ అప్లికేషన్ ను ఇన్స్టాల్ చేయించి దానిని ఉపయోగించే విధానాన్ని అప్లికేషన్లో ఉన్నటువంటి పదవ తరగతి స్టడీ మెటీరియల్ను డౌన్లోడ్ చేయించి తమ పిల్లలు ఆ స్టడీ మెటీరియల్ ను ఉపయోగించునట్లు గా చూడవలసినదిగా తద్వారా మే నెల 25 వతేదీ నుంచి జరగబోయేటటువంటి పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నందువిద్యార్థుల ఉత్తీర్ణతకు తల్లిదండ్రులు సహకరించాలని తెలియజేశారు. ఏర్పేడు మండలం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పేడు, పల్లాం మరియు పాపా నాయుడుపేట మూడు కేంద్రాల నందు పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమెడియల్ తరగతులు మే నెల 3 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించుచున్నామని తెలియజేశారు. పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పదవ తరగతి రెమెడియల్ తరగతి నిర్వహణ కేంద్రాలకు తప్పనిసరిగా హాజరగుటకు సహకరించి తద్వారా వారి ఉత్తీర్ణతకు సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు వంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాసిర్, పంగూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి, ఉపాధ్యాయులు వాసయ్య, మునిరత్నం, రమేష్ మరియు సిఆర్పి సురేష్ పాల్గొన్నారు.

## గురువుకు ప్రత్యేకాభిషేకాలు

శ్రీకాళహస్తి,మే 14 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం ,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్‌ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు,పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## మంత్రి కందుల దుర్గేష్‌తో పారడాక్స్ పిక్చర్స్ భేటీ

తిరుపతి విద్య, మే 13 ప్రభాతవార్త



పారడాక్స్ పిక్చర్స్ వ్యవస్థాపకురాలు, సినీ నిర్మాత కావ్య, సినీ నటుడు జయంత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి రాష్ట్రంలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి, విస్తరణపై విస్తృత స్థాయి చర్చలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతిని సినీ రాజధానిగా తీర్చిదిద్దే దిశగా పారడాక్స్ పిక్చర్స్ స్టూడియోస్ చేపడుతున్న ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ నిర్మాణ ప్రణాళికలను వారు మంత్రికి వివరించారు.వ్యాపారవేత్తగా ప్రారంభమై నిర్మాతగా మారిన కావ్య, రాష్ట్రంలోనే భారీ స్థాయిలో తెలుగు, పాన్‌ఇండియా చిత్రాలను నిర్మించడంతో పాటు, ప్రపంచ స్థాయి సినీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూపొందించిన దీర్ఘకాలిక విజన్‌ను వివరించారు. తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిల్మ్ సిటీ, ప్రొడక్షన్ హబ్ ఏర్పాటు చేయడం ద్వారా దేశ విదేశాల సినీ పరిశ్రమను ఆకర్షించాలన్న లక్ష్యాన్ని ఆమె స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్టులో భాగంగా దర్శకుడు పి. జయకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా చిత్రం పూర్తిగా తిరుపతిలోనే నిర్మితమవుతోందని తెలిపారు. ఇందులో బల్గేరియా, జింబాబ్వే, జపాన్, టోగో, ఆఫ్రికా వంటి దేశాలకు చెందిన నటీనటులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. అలాగే అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రముఖ వ్యక్తి జీవిత కథ ఆధారంగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక బయోపిక్ చిత్రాన్ని కూడా తిరుపతిలోనే భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్నట్లు వెల్లడించారు.ఈ రెండు చిత్రాల రషెస్‌ను వీక్షి ంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, వాటి స్థాయి, నిర్మాణ విలువలు, విజన్‌ను అభినందిస్తూ చిత్ర బృందానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో సినీ రంగ అభివృద్ధికి పారడాక్స్ పిక్చర్స్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.సమావేశంలో ఫిల్మ్ సిటీస్, స్టూడియోలు, పోస్ట్ ప్రొడక్షన్ సదుపాయాలు, శిక్షణా కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. తిరుపతిని సినిమా, మీడియా, వినోద రంగాలకు కేంద్రంగా అభివృద్ధి చేయడం ద్వారా యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అభిప్రాయం వ్యక్తమైంది. సమావేశం సానుకూల వాతావరణంలో

## పరామర్శ


తొట్టంబేడు మే 14 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలంలో తెలుగు దేశం నేత గోగినేని భాస్కర్ నాయుడిని గురువారం మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి. నాయుడు పరా మర్శించారు. తొట్టంబేడు మండలం తెలుగు దేశం పార్టీ నేత, మాజీ మండలం అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు అనారో గ్యం తో ఆపరేషన్ చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఈ సందర్భంగా ఎస్ సి వి నాయుడు మాట్లా డుతూ పార్టీలో చురుకుగా కీలకంగా వ్యవహరించే వ్యక్తి గోగినేని భాస్కర్ నాయుడు అని అలాంటి వ్యక్తి త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజూరు సుధాకర్,రాయపనేని వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మూత మూయని బావి

### పట్టించుకోని ఎన్‌హెచ్ఐ అధికారులు



పూతలపట్టు, మే 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చవటపల్లి హరిజనవాడ సమీపంలో భారత జాతీయ రహదారి పక్కన రోడ్‌లో నిలిచిన వర్షపు నీరు వెళ్లడానికి త్రవ్విన బావి ఒక రోజు కూడా మూసిన పాపాన పోలేదని చవటపల్లి హరిజనవాడ గ్రామస్తులు వాపోతున్నారు. పలుమార్లు ఎన్‌హెచ్ఐ అధికారులకు తెలియపరిచిన ఏమాత్రం స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చవటపల్లి హరిజనవాడ గ్రామంలోని ప్రజలు ఆ దారిలో వెళ్ళేటప్పుడు ప్రమాదవశాత్తు బావిలో పడితే చనిపోవాల్సిందే అని గ్రామస్తులు చెబుతున్నారు. చవటపల్లి హరిజనవాడ నాలుగు మూలల ప్రమాదపు స్థితిలో ఉందని గ్రామస్తులు తెలిపారు. సంబంధించిన అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శానంబట్లలో .. రెవెన్యూ సమస్యలపై సమీక్ష

### ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శనలు, తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరి



చంద్రగిరి, మే 14 ప్రభాతవార్త:

రెవెన్యూ సమస్యలపై శానంబట్లలో గురువారం తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరీ సమీక్ష నిర్వహించారు. రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా "ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా రెండవ దఫా ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్, సరిహద్దు వివాదాలు, దారి సమస్యలు, సదాబైనామా, నోషనల్ ఖాతాలు, సర్వేనంబర్ల అనుసంధాన లోపాలను సవరించడం, కుటుంబ సభ్యుల నడుమ వివాదాలను పరిష్కరించడం కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ఒక అర్జీ వ్రాసుకుని అర్జీతో పాటు ఆదార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత భూ రికార్డులు జిరాక్స్‌లను జతచేసి అధికారులకు అందజేయాలన్నారు. 30 రోజుల్లోపు సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్‌బాబు, ఆర్ఐ నీలిమ, విఆర్ఓ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, ధర్మయ్యగారి దేవేంద్ర రెడ్డి, శంకర్ రాయల్, నరశింహారెడ్డి, చెంగారెడ్డి, వెంకటముని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పోలీసెట్లో దీక్షిత్ ప్రతిభ



తొట్టంబేడు, మే 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన ఎస్ఎస్ఆర్ అకాడమీ విద్యార్థి ఆకుల దీక్షిత్ ప్రతిభ చాటుకున్నాడు. ఇటీవల విడుదలైనఏపీ పోలిసెట్ ఫలితాల్లో 2026లో 102 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 2150 ర్యాంక్ పొందాడు. అదేవిధంగా ఏపీ ఆర్ జె సి ఇంటర్ ఎంట్రన్స్-202627లో 112 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 755 ర్యాంక్ దక్కించుకున్నాడు. అంతేకాకుండా నవోదయ విద్యాలయ 11వ తరగతి ప్రవేశ పరీక్ష-2026లో 53 మార్కులతో ఓపెన్ కేటగిరీలో 13వ స్థానం సాధించాడు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో కూడా 562 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించాడు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు ఆకుల దినేష్, ఆకుల హిమబిందును విద్యార్థిని ఎస్ఎస్ఆర్ అకాడమీ అధ్యాపకులు జి. మంజునాథ్, కృష్ణశ్రీ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ది స్కూల్ బస్సులను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్

శ్రీకాళహస్తి మే14 ప్రభాతవార్త




పట్టణంలోని ది స్కూల్ బస్సులను గురువారం శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.దామోదర నాయుడు తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి గాను బస్సుల కండీషన్లు, ఫిట్ నెస్ , సంబంధిత పత్రాలను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన బస్సులను విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మేనేజ్మెంట్ కు తెలిపారు. విద్యార్థులతో కూడిన బస్సులు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. దామోదర నాయుడు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన చే అన్నదానం

శ్రీకాళహస్తి, మే 14 ప్రభాత వార్త




డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తిజనసేనకు చెందిన తొట్టంబేడు నాయకులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గురువారం నిరుపేదల ఆకలి తీర్చుటకు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 81 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పేటబ్రదర్స్ నిర్వహించారు. పేట బ్రదర్స్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదనం అని పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను,మనీ, డాక్టర్ నక్కా ప్రసాద్, దినేష్, లక్ష్మణ్,కల్లిపూడి వెంకటేష్, నవీన్, మహర్షి రెడ్డి, ముని చంద్ర,చందు, సాయి వీర మహిళలు పేట శారద, నారాయణ గాయత్రి, బత్తెమ్మ, శకుంతలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి

ఏర్పేడు, మే 14 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం కాట్రాకాయల గుంట గ్రామం కాపురస్తులైన శ్రీలక్ష్మి శ్రీకాళహస్తి మండలం జగ్గరాజు పల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ ను వ్యక్తిని గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించి మూడు క్రితం వివాహం చేసుకున్నారు. ప్రభుత్వ చట్ట ప్రకారం మేజర్ల ని మూడు నెలల క్రిందట వివాహం చేసుకున్నామన్నారు అయితే తమ తల్లిదండ్రులు ఇలగనూరు సుబ్రహ్మణ్యం, ఇలగనూరు సుబ్బమ్మ లు మా వివాహమును అంగీకరించక హాని చేయ తలచారని, తనభర్త నవీన్‌కు తల్లిదండ్రుల వల్ల ప్రాణ హాని ఉన్నదని రక్షణ కల్పించాలంటూ తిరుపతి జిల్లా ఎస్పీకి గురువారం వినతి పత్రం అందించారు మాకు రక్షణ కల్పించాలని కోరామని ప్రేమజంట తెలిపారు.ఎస్పి సానుకూలంగా స్పందిస్తూ ఏర్పేడు స్టేషన్ సిఐ కి చరవాణి ద్వారా సందేశం అందజేసి మాకు రక్షణ కల్పించాలని వారిని ఆదేశించారని లక్ష్మీ మీడియాకు వివరించారు.

## కరాటే, భరతనాట్యంపై శిక్షణ

శ్రీకాళహస్తి, మే 14 ప్రభాతవార్త




ఈనెల 31న శ్రీకాళహస్తి పట్టణంలోని జడ్పీ బాయ్స్ పాఠశాలలో కరాటే,కుంఫు, భరతనాట్యం కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ బాబా ఫరీద్ పత్రికల వారికితెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ మార్క్స్ కుంఫు వ్యవస్థాపకులు ఎం ఎన్ రవికుమార్ ఆదేశాల మేరకు న్యూ మార్క్స్ కుంఫు సౌత్ ఇండియన్ కాంపిటేషన్ ప్రోగ్రామ్స్ సూపర్ స్టార్ ప్రముఖ సినీ నటుడు కృష్ణ జయంతి సందర్భంగా ఈనెల 31న శ్రీకాళహస్తిలో జడ్పీ బాయ్స్ హై పాఠశాలలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా తిరుపతి జిల్లా పోలీస్ ట్రైనర్ సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ సుబ్రహ్మణ్యంని మర్యాదపూర్వకంగా కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించామన్నారు. అలాగే స్కూలు విద్యార్థులకు మనోధైర్యం నింపడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి విద్యార్థిని విద్యార్థులకు కరాటే యోగ భరతనాట్యం ఇవన్నీ పిల్లలకు మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి దోహదపడతాయని తెలిపినారు. నేషనల్ జనరల్ సెక్రటరీ, సైకాలజిస్ట్ అయిన డాక్టర్ వెంకట ఫణి మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత డ్రగ్స్ కు అలవాటైపోయి ఉన్నారని వారి మానసిక పరిస్థితిని పరిశీలించి వారికి తగిన విధంగా అవగాహన వచ్చేటట్లు డ్రగ్స్ వాడితే దానివల్ల ప్రమాదాలను వారికి తెలియజేయాలని దానివల్ల వచ్చే పరిణామాలను వివరించాలి అని డ్రగ్స్ అరికట్టాలని ప్రజలు ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అయిన బాబా ఫరీద్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది మరియు ప్రభుత్వ అధికారులు డ్రగ్స్ గురించి ప్రతి చోట ప్రజల్లో అవగాహన వచ్చేటట్లు చేస్తున్న యువత చెడు అలవాట్లకు బానిసలై వారి భవిష్యత్తును ఇబ్బందుల్లో పడేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ హైకోర్టు సీనియర్ న్యాయవాది దామోదరం నేషనల్ జనరల్ సెక్రెటరీ మరియు సైకాలజిస్ట్ డాక్టర్ వెంకట ఫణి,మాస్టర్స్ దినేష్ శర్మ,దర్గా సయ్యద్ బాబా ఫరీద్, షేక్ జూమ్లేష, కర్ణాటక ఆర్గనైజింగ్ సెక్రటరీ యోగ మాస్టర్ తేజస్విని, షాహి,అమీన్ తదితరులు పాల్గొన్నారు. పై కాంపిటేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తి గలవారు దినేష్ శర్మ కుంఫు మాస్టర్ సంప్రదించాల్సిన నెంబర్ 98942 15845 సంప్రదించగలరని కోరారు.

# తాగునీటిపై అవగాహన సదస్సు



తొట్టంబేడు మే 14 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామ పంచాయతీ లో 7 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ జిల్లాలకు సంబంధించినటువంటి పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు క్షేత్రస్థాయి అవగాహన నిమిత్తము గ్రామపంచాయతీని సందర్శించినట్లు ఎంపీడీవో పి సురేంద్రనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్నటువంటి పంచాయతీ అభివృద్ధి అధికారులకు క్షేత్రస్థాయి అవగాహన నిమిత్తం త్రాగునీరు,పారిశుధ్యం, గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించవలసినటువంటి రిజిస్టర్ గురించి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించడం అయినది అన్నారు.ఇందులో భాగంగా శానిటేషన్కు సంబంధించి సేఫ్ డ్రింకింగ్ వాటర్ ని ఏ విధంగా అందించాలి,ఇన్ లైన్ క్లోరినేషన్ చేయటం వలన ఉపయోగాలు ఏమి గ్రే వాటర్ అండ్ బ్లాక్ వాటర్ సిగ్రేట్ ఏ విధంగా చేయాలి, అదేవిధంగా ఎస్ డబ్ల్యూ పిసిలో ఏ విధంగా చెత్తను సేకరించి శాస్త్రీయబద్ధంగా నిర్వహించాలి, గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహిస్తున్నటువంటి వివిధ రకాల రిజిస్టర్లు అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 సాధించే లక్ష్యాల వైపు నడవాలి, అంటే ప్రజలకు రక్షిత మంచినీరు ఆరోగ్యకరమైనటువంటి వాతావరణం, ప్రజల వద్దనే పాలన చేసే క్రమంలో ఏ విధమైనటువంటి మంచి పద్ధతులను అవలంబించాలి అని పంచాయతీ అభివృద్ధి అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం తొట్టంబేడు మండలం అభివృద్ధి అధికారి పి. సురేంద్ర ఆధ్వర్యంలో పెద్ద కన్నలి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమ నిపుణులైనటువంటి సురేష్ మధుసూదన్, జెకె రెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాలకు సంబంధించినటువంటి పంచాయతీ అభివృద్ధి అధికారులకు క్షేత్రస్థాయి అవగాహన పెద్ద కన్నలి గ్రామపంచాయతీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి అధికారులందరికీ విస్సన్న శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ విద్యా రమా ధన్యవాదములు తెలియజేశారు.

# తిరుపతి డివిజన్

## హత్య కేసులో ఇద్దరు అరెస్టు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఐ ఇబ్రహీం

శ్రీకాళహస్తి,రూరల్,మే 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరిలో జరిగిన హత్యకేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు రూరల్ సిఐ ఇబ్రహీం గురువారం వివరించారు. మద్యం తాగిన మత్తులో స్నేహితుని హతమార్చిన సంఘటనలో ఇద్దరిని అరెస్టు చేసారు. ఈనెల 11న రాచగున్నేరిలో సారధి అనే అప్పు (23)ను స్నేహితులు నాగేంద్రన్ శ్రీధర్(20),ఆనతి స్నేహితుడు పరమశివం హారీశ్వరన్ (27)లు కలసి పథకం ప్రకారం హతమార్చినట్లు మృతుడు సారధి తండ్రి వెణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు విచారించినట్లు సిఐ తెలిపారు. హత్య జరిగినపుడు ఒక్కడే పగిలిన బీర్‌బాటిల్‌తో దాడి చేసి హతమార్చినట్లు అనుమానించామన్నారు. కేసును వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు డివైయస్‌పి నరసింహామూర్తి ఆదేశాలతో విచారించగా చంపింది ఒకరుకాదని ఇద్దరని తేలిందన్నారు. ఈ కేసుకు సంబంధించి సిఐ మీడియాతో మాట్లాడుతూ స్నేహితులుగా ఉన్న నాగేందర్ శ్రీధర్, సారధిలు తరచూ మద్యం సేవిస్తూ గొడవలు పడేవారు. ఈ విషయంపై మొదటి నిందితుడు శ్రీధర్ తన మిత్రుడు హారీశ్వరన్‌కు చెప్పి ఇద్దరు ఈనెల 11న రాచగున్నేరిలోని గది వద్దకు వచ్చి సారధిని హతమార్చటానికి పథకం రూపొందించుకున్నారు. శ్రీధర్ హారీశ్వరన్‌తో సారధిని హత మార్చటం తన ఒక్కడి వల్ల సాధ్యం కాదని తనకు సహాకరించమని కోరినట్లు తమ ప్రాథమిక చారణలో వెల్లడైందన్నారు. ఈ మేరకు ఇరువురు కలసి సారధి గది వద్దకు చేరుకున్నారు. ముగ్గురు కలసి మద్యం సేవిస్తుండగా కొంత సమయం తరువాత కాంట్రక్టర్ ఇలవర్షన్ సారధికి ఫోన్ చేసి శ్రీధర్ మాట వినాలన్నారు. అందుకు సారధి నిన్ను పనిలో పెడితే ఓనర్ నీ మాట ప్రకారం నడచుకోమంటూ చెప్పటం ఏమిటని గొడవ పడ్డాడు. శ్రీధర్,సారధి మధ్య గొడవ పెరిగినట్లు సమాచారం గొడవ ముదిరి శ్రీధర్ చెంపపై సారధి కొట్టడంతో సారధి చేతిలోని బీర్ బాటల్‌ను పగుల గొట్టి హారీశ్వరన్‌ను రెండు చేతులు గట్టిగా పట్టుకోమంటూ గాజుముక్కతో దాడి చేసి మెడపై ముఖంపై గాయపరచి హత మార్చినట్లు సిఐ తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు వివరించారు. ఈ కేసులో హారీశ్వరన్, శ్రీధర్‌ను అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు వివరించారు.

## వార్షిక ప్రణాళికతో మహిళా అభివృద్ధి సాధ్యం: పీడీ డీఆర్‌డీఏ



తిరుపతి రూరల్, మే 14 ప్రభాతవార్త: మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక అవసరమని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఎన్. శోభన్ బాబు పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళిక రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆయన పాల్గొని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. విజన్ బిల్డింగ్‌లో భాగంగా ప్రతి సంఘం, పంచాయితీ స్థాయిలో సభ్యులు తమ లక్ష్యాలను సాధించేందుకు వార్షిక ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. ఇందులో ముఖ్యంగా 9 ప్రాధాన్య అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. అవి ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పశుసంపద, చెడు అలవాట్ల నిర్మూలన, వీధి విద్యుత్ దీపాలు, డ్రైనేజీ సదుపాయాలు, బాల్యవివాహాల నిరోధం, సామాజిక భద్రత. అదేవిధంగా మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వం కోసం వార్షిక ఋణ జీవనోపాధుల ప్రణాళికను సమగ్రంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో సమీక్ష నిర్వహించి, అమలు విధానాలపై మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ శిక్షణలో డీపీఎం ఐబి డి. ఉదయభాస్కర్, ఏపీఎం నాగేశ్వరరావు, మునయ్య, నరసింహులు, సీసీలు, ఎలెసీసీలు, అకౌంటెంట్లు మరియు తిరుపతి మండల ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులపై...తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్

తిరుపతి, మే 15 ప్రభాతవార్త: తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ నెల రోజుల పాటు సెలవులపై వెళ్లనున్నట్లు సమాచారం. నిరంతరం బిజీగా ఉండే ఆయన దీర్ఘకాలిక సెలవులకు వెళ్తుండగా, ఆయన స్థానంలో గుంతకల్ సీనియర్ డీసీఎం మోహన కృష్ణ తాత్కాలికంగా విధులు నిర్వహించనున్నారు.

## అపార్ట్మెంట్లు, కాలనీల్లో కొత్తగా వచ్చిన వారి వివరాలు నమోదు చేయాలి

-జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, మే ప్రభాతవార్త : ఇటీవల ఇతర రాష్ట్రాల నుంచి పనుల నిమిత్తం వచ్చి అద్దె ఇళ్లలో నివసించే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇంటి యజమానులు, అపార్ట్మెంట్ అసోసియేషన్లు మరియు కాలనీ వాసులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటిని అద్దెకు ఇచ్చే ముందు ఆధార్, ఓటర్ ఐడి వంటి గుర్తింపు పత్రాలు పరిశీలించడం, మొబైల్ నంబర్. పని వివరాలు నమోదు చేసుకోవడం, సాధ్యమైనంత వరకు పోలీస్ వెరిఫికేషన్ చేయించడం అవసరమని తెలిపారు. అపార్ట్మెంట్లు, కాలనీల్లో కొత్తగా వచ్చిన వారి వివరాలు నమోదు చేయాలని, రాత్రివేళల్లో అనుమానాస్పద రాకపోకలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. భాష లేదా వేరే రాష్ట్రం నుంచి రావడం మాత్రమే అనుమానానికి కారణం కాదని, అయితే సరైన గుర్తింపు పత్రాలు లేకుండా అనుమానాస్పదంగా వ్యవహరించే వారిపై మాత్రం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ సుబ్బరాయుడు కోరారు.

## బాలాజీ రైల్వే డివిజన్ కోసం ఎంపీకి వినతి



తిరుపతి, మే ప్రభాతవార్త : తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాయలసీమకు రైల్వే పరంగా జరుగుతున్న అన్యాయాన్ని ఆయన వివరించారు. అలాగే సింహపురి ఎక్స్‌ప్రెస్, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను చిత్తూరు వరకు పొడిగించాలని కోరారు. ఈ అంశాలపై ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## కాంట్రాక్టర్ల విపరీత ధోరణితో ప్రయాణికుల అవస్థలు!



రేణిగుంట, మే 23 ప్రభాతవార్త : రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ కాంట్రాక్టర్ సిబ్బంది అత్యుత్సాహం వల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గురువారం వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సిబ్బంది వాహనదారాల వద్ద డబ్బులు వసూలు చేయడం కోసం వాహనాలను నిలిపివేస్తున్నారు. ఈ కారణంగా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయి ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు ఎటు కదల లేక ట్రాఫిక్ లో చిక్కుకుని ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. ప్రయాణికులు నడవడానికి కూడా కష్టంగా ఉంది. ఈ విషయంపై ఆర్పీఎఫ్ అధికారులను వివరణ కోరగా ట్రాఫిక్ క్లియరెన్స్ తమ పరిధిలోకి రాదన్నారు. స్టేషన్ బయట ఏమి జరిగినా సివిల్ పోలీసులే చూసుకోవాలని అంటున్నారు. అధికారులు కలగజేసుకొని ట్రాఫిక్కును క్రమబద్ధీకరించాల్సిన ఆవశ్యకత ఉంది. పార్కింగ్ కాంట్రాక్ట్ సిబ్బంది ఆగడాలకు చెక్ పెట్టాల్సి ఉంది. ఇలాంటి సంఘటనల వల్ల శ్రీవారి ప్రతిష్టకు బంధం వాటిల్లుతుందని శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నెర్రి కాల్వ మురుగు...ఎలాగయ్యేను కనుమరుగు

- ప్రశ్నార్థకరంగా నెర్రి కాల్వ సమస్య - ప్రభుత్వాలు మారుతున్నాయి - పాలకులు మారుతున్నారు - కానీ గత పాతిక సంవత్సరాలుగా నెర్రి కాల్వ సమస్య- తీరని సమస్యగా మారి సులూరుపేట ప్రాంత ప్రజలను వెక్కిరిస్తుంది





డ్రైనేజీ నీరుతో నెర్రి కాలువ

సూళ్లూరుపేట, మే 14 ప్రభాతవార్త: పట్టణంలోని డ్రైనేజీ నీరు మొత్తం ఈ కాల్వలోకి వెళ్లే విధంగా ఏర్పాటు చేయడంతో పంచాయతీగా ఉన్నప్పుడు మొదలుకొని మున్సిపాలిటి మారిన ఇప్పటివరకు ఇదే తంతు కొనసాగుతుంది. గతంలో నెర్రి కాలువ పక్కగా మెజేస్ట్రేట్ కోర్టు ఉన్నప్పుడు అప్పటి జడ్జి గుర్రప్ప నాయుడు నెర్రి కాలవలోకి డ్రైనేజీ నీరు వదలడం వల్ల దిగువ ప్రాంత ఆయకట్టు రైతులు సాగునీరు, మంచి నీరుకు ఇబ్బందులు పడుతున్నారంటూ నెర్రి కాలువలోకి డ్రైనేజీ నీరును వదలడం తగదంటూ అప్పటి పంచాయతీ కార్యనిర్వహణ అధికారి, సర్పంచ్‌కు నోటీసులు జారీ చేసి కోర్టులో నిలదీశారు. మురుగునీరు వదలకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవలని సూచించారు. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. దొరవారిసత్రం మండలం తనియాలినుంచి ప్రారంభమయ్యే ఈ నెర్రి కాలువ సుమారు 17 కిలోమీటర్లు సుళ్లూరుపేట, తడ మండలాల మీదుగా ప్రవహించి వాటంబేడు చెరువుకు చివరిగా నీరందించి అక్కడితో పరిసమాప్తమవుతుంది. అనధికారికంగా 27 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తూ వస్తుంది. అలాగే గతంలో ఈ నీటిని మంచినీరుగా కూడా ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకునేవారు. ఇంత ప్రాధాన్యత గల ఈ కాల్వ ప్రస్తుతం మురికి కాల్వను తలపిస్తుంది. వర్షాకాలంలో మాత్రం వరద నీరు రావడంతో ఈ కాలువ సాఫీగా పారుతూ కొంతవరకు రైతులు సాగునీరు అందిస్తూ వస్తుంది. మరోవైపు గత పాతిక సంవత్సరాలుగా నెర్రికాలువ కాంట్రాక్టర్ల పాలిట కల్పతరువుగా మారింది. పూడికతీత పేరుతో పనులు చేపట్టి జేబులు నింపుకుంటున్నారని, శాశ్వత పరిష్కార దిశగా ఎవరు ప్రయత్నించడం లేదాన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**- కలుషితమవుతున్న మంచినీరు...**

ప్రస్తుతం వేసవికాలంలో ఎండలు బాగా ముదరడంతో నెర్రికాలువకు వచ్చే వరదనీరు పూర్తిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కేవలం సులూరుపేట పట్టణంలోని డ్రైనేజీ నీరు మొత్తం కాలవలో పారుతుంది. దీంతో సూళ్లూరుపేటకు దిగుప్రాంతాలైన గోపాల్‌రెడ్డి పాలెం, గొల్లల మొలువు, కారిజాత, పాములమిట్ట, వాటంబేడు గ్రామాలా ప్రాంతాలలో బోర్లలోకి కలుషిత నీరు చేరడంతో తాగేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఈ గ్రామస్తులు వాటంబేడు గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలోగా పక్కనే గల రైల్వే గేట్ సమీపంలో నెర్రికాలువ లాకుల వద్ద పెద్ద ఎత్తున మట్టి పోసి లాకులను పూడ్చివేశారు. దీంతో దిగువ ప్రాంతాలకు మురికి నీరు పోకపోవడంతో ఈ గ్రామాల ప్రాంతాల్లో కలుషితమైన మంచినీరు కాస్త మెరుగైనట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా అసలు సమస్య ఇప్పుడు మొదలైంది లాకుల వద్ద మట్టి పోసి పూడ్చి వేయడంతో నెర్రి కాల్వలోని మురుగు నీరు మొత్తం పట్టణ నడిబొడ్డులోని కాలువలో పెద్ద ఎత్తున నిలిచిపోయింది. దీంతో పట్టణంలో దుర్వాసనతో పాటు దోమలు బెడద తీవ్రంగా మారింది. మరోవైపు పట్టణంలోని నివాస ప్రాంతాల్లో ఉన్న నెర్రి కాలువ పక్కగా ఉన్న మంచినీటి బోర్లలో కలుషిత నీరు ఇప్పుడిప్పుడే రావడం మొదలైంది.

**- శాశ్వత పరిష్కారం చూపండి...**

ఇప్పటికైనా నేతలు అధికారులు స్పందించి నెర్రికాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. గతంలో మాస్టర్ డ్రైనేజీ నిర్మించి మురుగునీటి సమస్యను నిర్మూలిస్తామని ప్రకటనలు చేసినప్పటికీ వివిధ కారణాలతో అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం ఈ సమస్య అధికమిం చాలంటే గతంలో ప్రకటించిన మాస్టర్ డ్రైనేజీ పథకానికి తిరిగి రూపకల్పన చేయవలసిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. అప్పట్లో ప్రతిపాదించిన విధంగా సూళ్లూరు చెరువులో మాస్టర్ డ్రైనేజీ ప్లాంట్ ను పెట్టి మురుగునీటి సమస్యకు చెక్ పెట్టాలని కోరుతున్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఈ సమస్య మరింత జటిలం అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

## రూ.1.57 కోట్లతో...68 జల సంరక్షణ పనులు

జలధార-జలహారతితో రైతులకు రెట్టింపు ప్రయోజనం



జల ధార పథకంలో కాలువను శుభ్రం చేసిన రైతన్నలు

తిరుపతి కలెక్టరేట్, మే 14 ప్రభాతవార్త : ఎండలతో నిర్జీవమైన నేలపై వర్షపు చినుకు పడితే ఎలా జీవం మేల్కొంటుందో ఇప్పుడు జలధార–జలహారతి పనులతో తిరుపతి జిల్లా గ్రామాల్లో అదే దృశ్యం కనిపిస్తోంది. పూడికతీతతో మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్న కాలువలు, నిండుకుండలా మారే చెరువులు, పెరుగు తున్న భూగర్భ జలాలు రైతు జీవితాల్లో కొత్త ఆశల విత్తనాలు నాటుతున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్తుకు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి, ఆనందాన్ని ఒకేసారి అందిస్తున్నాయి. నాగలాపురం మండలంలో జలధార – జలహారతి కార్యక్రమం క్రింద 1 కోటి 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 68 పనులకు పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 26 ఫీడర్ కాలువల పునరుద్ధరణ, 20 పీల్డ్ కాలువల పునరుద్ధరణ 6 చెక్ డ్యాంలలో పూడికతీత పనులు, 5 చెరువులలో పూడికతీత, 5 కందిత కందకాల నిర్మాణం, 6 నీటి కుంటలలో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా మండలంలోని 3,262 ఎకరాలకు లబ్ధి కలగనుంది. నాగలాపురం మండలంలోని రాజులకండ్రిగ గ్రామ పంచాయితీలో 60 మంది ఉపాధి హామీ వేతనదారులతో 1,000 మీటర్ల పొడవు, 3.0 మీటర్ల వెడల్పు వంక నుండి రాజులకండ్రిగ చెరువు, 50 మంది ఉపాధి హామీ వేతనదారులతో 1,000 మీటర్ల పొడవు, 3.0 మీటర్ల వెడల్పు అల్లపగుంట మిట్ట నుండి వజ్జవారికండ్రిగ చెరువు పూడికతీత పనులను రూ.5,17,519/ అంచనా విలువతో చేపడుతున్నారు. అటవీ ప్రాంతంలో కురిసే వర్షపు నీరు ఈ కాలువ ద్వారా రాజులకండ్రిగకు వెళ్తుంది. ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా రాజులకండ్రిగ పంచాయితీతో పాటు జానికాపురం, అనామతుకండ్రిగ, వజ్జవారికండ్రిగ ప్రాంతాలలోని రైతుల భూములకు సాగు నీరు అందనుంది. తద్వారా ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, మామిడి, వరి పంటలకు నీరు సమృద్ధిగా చేకూరుతుంది. రాజులకండ్రిగ ఉపాధి హామీ వేతనదారుడు మాధవరాజు...మాట్లాడుతూ జలధారజలహారతి పథకం క్రింద తమ గ్రామంలో వంక నుండి రాజులకండ్రిగ చెరువు కాలువ పనులను చేస్తున్నామన్నారు. అల్లపగుంట మిట్ట నుండి వజ్జవారికండ్రిగ చెరువు వరకు ఈ కాలువ పని కొనసాగి రాజులకండ్రిగ చెరువులోకి ఈ నీరు చేరుతుందన్నారు. ఈ చెరువు క్రింద 250 ఎకరాల భూములకు సాగు నీరు, 35 బోర్లు, 10 బావులలో భూగర్భ జలాలు పెరిగి వ్యసాయానికి మేలు కలుగుతుందన్నారు. ఈ పని చేపట్టడం వలన రైతులందరికీ మేలు జరగడంతో పాటు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా తమకు ఉపాధి కల్పించే పనులు కల్పిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. రాజులకండ్రిగ ఉపాధి హామీ వేతనదారురాలు దివ్య...మాట్లాడుతూ ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా రైతుల బోర్లు, బావులలో నీటి మట్టాలు పెరిగి వ్యవసాయం చేసుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా పశువులు, గొర్రెలు, మేకలు లాంటి జీవాలకు త్రాగు నీటి కొరత కూడా తీరుతుందన్నారు. ఈ పని ద్వారా తమకు రోజుకు రూ.307/ వరకు వేతనం లభిస్తోందని ఆమె తెలిపారు. వేసవి కాలంలో బయట ప్రాంతాలకు వలస వెళ్ళకుండా ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమి ఒడిలో దాచే జలధార – జల హారతి పనులు గ్రామీణ జీవితాలకు కొత్త ఆశలను నింపుతున్నాయి. పూడికతీతతో మళ్లీ పరవళ్లు తొక్కే కాలువలు, నిండుకుండలా మారే చెరువులు రైతు పొలాలకు జీవధారగా మారుతున్నాయి. ఉపాధితో గ్రామాలకు చిరునవ్వులు చేకూరుతుండగా, పెరుగుతున్న భూగర్భ జలాలు భవిష్యత్ తరాలకు భరోసానిస్తున్నాయి.

## విద్యార్థుల చేరికల కోసం...ఇంటింటికి ప్రచారం



పెనగలూరు, మే 14 ప్రభాతవార్త : రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం విద్యాశాఖ పిలుపు మేరకు ఖిబడి పిలుస్తోందిఖి మరియు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు ఖిప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరిబడిని కాపాడుకుందాంఖి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలని కోరుతూ పెనగలూరు మండలం చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలోని గోవిందంపల్లి, లక్ష్మీపురం, అనంతంపల్లి గ్రామాలలో పర్యటించడం జరిగింది .ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత ను తెలిపే కరపత్రాలు, స్టిక్కర్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాల కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ బడులు ఊరికి గర్వకారణం అని, పిల్లలను ఊరి బడిలో చదివించడం పట్ల తల్లిదండ్రులు సగర్వంగా భావించాలని పేర్కొన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావులంతా చదివింది ప్రభుత్వ పాఠశాలల్లోనే అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలు విద్యార్థి మేథో వికాసానికి బాటలు వేస్తాయని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడంతోపాటు, ఆటుపోట్లను ఎదుర్కొనే మనోధైర్యాన్ని కూడా కలిగి ఉంటారని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యతాయుతంగా వుండి నైతిక విలువలు కలిగి వుంటారనీ అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఉన్న ప్రభుత్వ బడులను రక్షించుకోకపోతే భవిష్యత్తు అంధకారంగా తయారవుతుందని తెలిపారు. బడిఈడు కలిగిన పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి ప్రసాద్,మహేంద్ర, శివ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టాపుట్టాలమ్మకు మొక్కులు చెల్లించుకున్న రామిరెడ్డి



రైల్వేకోడూరు రూరల్, మే 14 ప్రభాతవార్త: రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ శ్రీ కట్టాపుట్టాలమ్మ ఆలయం వద్ద గురువారం రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నేత స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలోని రంగనాయకులపేటకు చెందిన లక్ష్మీపతి ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన తెలియజేశారు. అదేవిధంగా కోడూరు నియోజకవర్గం చల్లంగా ఉండాలని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరినట్లు ధ్వజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆర్ వి రమణ, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షేక్ షఫీ, కృష్ణారెడ్డి, రమణ రెడ్డి, కంభం శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయం చేయడంలో కూటమి ప్రభుత్వానికి సాటి లేదు



రైల్వేకోడూరు రూరల్, మే 14 ప్రభాతవార్త: రైల్వే కోడూరు మండలంలోని చియ్యవరం పంచాయతీలో ఇటీవల జాతర సందర్భంగా ఎడ్ల బండ్లు ఎగరడంతో ఈ ప్రమాదంలో చమర్తి దశరధ రాజు మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి మృతిని కుటుంబాని పరామర్శించి, మృతిని వివరాలను స్థానిక టిడిపి కార్యాలయానికి తెలియజేయడంతో ఎట్టికేళ్లకు ఐదు లక్షల రూపాయల చెక్కును గురువారం ముక్కా రూపనందరెడ్డి మృతుడి సతీమణి కళావతికి అందజేశారు. ఈ సందర్భంగా రూపనంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అనారోగ్యం, మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఎన్నో కుటుంబాలను ఆదుకోవడంలో తెలుగుదేశం ప్రభుత్వం రైల్వే కోడూరు నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను వందలాదిమందికి అందజేశామని తెలియజేశారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతుల్లో చెప్పిందే చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పటాన్ మోలా, కృష్ణంరాజు, మండలాధ్యక్షులు శేఖర్ రాజు, ఎన్ఎస్ఆర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జన గణనను వేగవంతం చేయండి: తహసిల్దార్

ఓబులవారిపల్లి, 13 మే ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోర్ టు డోర్ జనగణన కుటుంబ సభ్యులు వివరాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు. గురువారం ఓబులవారిపల్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ యామిని అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో కుటుంబ సభ్యుల జన గణన డోర్ టు డోర్ తిరిగి సభ్యులకు వివరాలను సేకరించి వెంటనే నివేదిక పంపించాలని సూచించారు. నిరక్ష్యం చేయకుండా శుక్రవారం నుంచి జనగణన సేకరించాలన్నారు. ఈ ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎంవిఎన్ రాజేంద్ర డిప్యూటీ తహసిల్దార్ సిద్దేశ్వరరావు మల్లికార్జునరెడ్డి మండల సర్వే నాగలక్షి మరియు కార్యదర్శి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## ఏపీఎండిసి ఆసుపత్రిలో మందులు కొరత... ఇబ్బందుల్లో మంగపేట ప్రజలు

ఓబులవారిపల్లి, మే ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం పేట ఏపీఎండిసి సంస్థ రోగుల కోసం ఏర్పాటు చేసిన. ఆసుపత్రి ఏడాదికి కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు మందుల రూపంలో ప్రజాధనాన్ని అందిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా నెలకు 18 లక్షల రూపాయలుపైనే సిబ్బందికి ధ్యానికి మందులు కొనుగోలుకు ఏపీఎండిసి సంస్థ లక్షల రూపాయలు బిల్లులను వెచ్చిస్తున్న నామమాత్రంగా కొందరు కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శిస్తూ కోట్ల రూపాయలు మింగేస్తున్నారని మంగపేట గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు ఆరోపిస్తున్నారు. నాసిరకం మందులు అరాపురం వైద్యంతో ఇబ్బందులు పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారిన. కాంట్రాక్టులు తీరు మారలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలోనూ ప్రస్తుతం మందులు కూడా బయట నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని లక్షలు పెట్టి ఆసుపత్రులకు ఉన్నప్పటికీ అవి కొందరు కాంట్రాక్టులు జోగులోకి లక్షల రూపాయలు వెళుతున్నాయని. పలువురు కోడై కూర్చున్నారు. అటు ఏపీఎండిసి మోడల్ స్కూలుకు నెలకు లక్షలు హెచ్చిస్తున్నప్పటికీ చదువులు అంతంత మాత్రమే ఉన్నాయని విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఏపీఎండిసి ఆసుపత్రిపై నిఘా ఉంచి అక్కడ మందులు కొలతలు లేకుండా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

